Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 91 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 04-4-2025 పేజీలు :12 వెల : 2/-

# అకాల వర్షం.. ఆగమాగం







- వర్షం ధాటికి పెచ్చులూడిన చార్మినార్
- అప్రమత్తంగా ఉండాలి : సీఎం రేవంత్ రెడ్డి
- ఆరెంజ్ హెచ్చరికలు జారీ
- యాదాద్రి జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదు

**హైదరాబాద్ :** భారీ వర్షాలతో గురువారం జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి వరకు కురిసిన వర్షాల కారణం గా రవాణా వ్యవస్థకు తీవ్ర అంతరాయం చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇద్దరు మహిళ లు, వికారాబాద్, మహబూబ్‌నగర్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలో మూగ జీవాల మృత్యువాత ప డ్డాయి. నాగర్ కర్నూలు జిల్లా పదర మండల కేంద్రంలో పిడుగుపాటుకు సుంకరి యాదమ్మ(40), గాజుల వీరమ్మ(50) అక్కడికక్కడే మృతిచెందారు. మరో మహిళ సుంకరి లక్ష్మమ్మ గాయపడ్డారు. వీరు స్థానికంగా వేరు శనగ పంటలో కూలీపనులకు వెళ్లి వర్షం తీవ్రతతో తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో మార్గమధ్యంలో పిడుగుపాటుకు గురయ్యారు. సమీపంలో వ్యవసాయ పొలాల్లో ఉన్న రైతులు గమనించి వీరిని ఆసుపత్రికి తరలించగా, యాదమ్మ, వీరమ్మ చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఒకే గ్రామానికి చెందిన వీరి మృతితో కోడోనిపల్లి గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. మహబూబ్‌నగర జిల్లా గట్టు మండల కేంద్రంలో పిడుగుపాటుకు సిద్దప్ప అనే రైతుకు చెందిన రెండు ఎద్దులు మృతిచెందాయి. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ గ్రామంలో పిడుగుపాటుకు 23 గొర్రెలు, మేకలు చనిపోయాయి. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఇశ్రితాబాద్ గ్రామంలో బలరాం లయ్య అనే రైతు మేకలు కాస్తుండగా పిడుగుపడి అతడి 21 మేకలు చనిపోయాయి. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో 22 జిల్లాల్లో భారీ వర్షాలు మరో రెండు రోజుల పాటు కురియనున్నాయి. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు, వడగళ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రటించింది. అవసరం అయితే తప్ప ప్రజలు బయటకు వెళ్లవద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్ర వ్యప్తంగా గురువారం మధ్యాహ్నం నుంచి కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలులకు పంటలు దెబ్బతిన్నాయి. సాయంత్రం ఏడు గంటల వరకు ఇరవై జిల్లాల్లో 70 మిల్లీ మీటర్ల నుంచి 97.8 మిల్లీ మీటర్ల మేరకు వర్షపాతం నమోదు అయినట్లు వాతావరణశాఖ తెలిపింది. రానున్న రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో పలు జిల్లాల్లో ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలను వాతావరణ శాఖ జారీచేసింది. గురువారం సాయంత్రం మూడు గంటల నుంచి ఏకధాటిగా కురిసిన వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. రాజధాని నగరంలో 28 చోట్ల పెద్ద ఎత్తున చెట్లు విరిగిపడ్డాయి, 48 ప్రాంతాల్లో వర్షం నీటితో వరద ప్రవాహంతో వాహనదారులు, ప్రజానీకం ఇబ్బందులకు గురయ్యారు.

**పిడుగులు పడే ప్రమాదం**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలతో పాటు పిడుగులు పడే ప్రమాదం ఉందని తెలిపింది. అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించింది. పిడుగులు పడే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్థంబాలకు దగ్గర్లో ఉండరాదని కోరింది. వ్యవసాయపనుల కోసం వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని నిర్దేశించింది. వర్షాల తీవ్రత ఎక్కువగా ఉండే నేపథ్యంలో వాతావరణ శాఖ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. హైదరాబాద్ జంటనగరాల్లో ఎల్లో అలర్ట్ జారీచేసింది. అవసరం ఉంటేనే బయటకు రావాలని

మిగతా 2లో



# అందుకే రెడ్ బుక్ పేరెత్తాను

**- మంత్రి నారా లోకేశ్**

- మంగళగిరిలో పట్టాల పంపిణీ కార్యక్రమం పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- రెడ్ బుక్ పేరు చెబితే వైసీపీ నేతలు బెంబేలెత్తుతున్నారని ఎద్దేవా

**అమరావతి:** రెడ్ బుక్ పేరు చెప్పగానే వైసీపీ నాయకులు బెంబేలెత్తుతున్నారని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఒకరికి గుండెపోటు వచ్చిందని, మరొకరు బాత్రూమ్ లో పడి చేయి విరగ్గొట్టుకున్నారని వ్యంగ్యం ప్రదర్శించారు. తాను రెడ్ బుక్ పేరెత్తితే వైసీపీ నేతలు గగ్గోలు పెడుతున్నారని, చట్టాలు ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్ వర్తిస్తుందని లోకేశ్ స్పష్టంచేశారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో నిరుపేద కుటుంబానికి శాశ్వత పట్టా అందించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేసిందని, తాము అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. తాము ప్రతిపక్ష నేత ఇంటి గేటుకు తాళ్లు కట్టలేదని, తప్పుడు కేసులు బనాయించడం లేదని వ్యాఖ్యానించారు.

**తప్పుడు ప్రచారం చేస్తున్నందుకే రెడ్ బుక్ పేరు చెప్పా**

కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 35 వేల మంది ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు పొట్టచేతబట్టుకొని వలసలు వెళ్లారు. యువగళం పాదయాత్ర సమయంలో అక్కడ వలసలను నివారిస్తానని హామీ ఇచ్చా. ఆ మాటమేరకు కనిగిరిలో తొలి రిలయన్స్ సీబీజీ ప్లాంటు ఏర్పాటు

మిగతా 2లో



# భవిష్యత్తు అవసరాల దృష్ట్యా దుర్గగుడి సమగ్ర అభివృద్ధి !!

- ప్రజాప్రతి నిధుల సూచనలు, సలహాలు పరిశీలిస్తాం..
- మార్పులు చేర్పులతో త్వరలోనే మాస్టర్ ప్లాన్
- మంత్రులు ఆనం, నారాయణ, సత్య కుమార్..

**హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాలన్నింటినీ సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని, రూ.ఐదు కోట్ల రాబడి వచ్చే ప్రతి దేవాలయ అభివృద్ధిపై ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగంగా ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర మంత్రులు పి.నారాయణ, సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మున్సిపల్ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ సంబంధిత అధికారులతో గురువారం పశ్చిమ అభివృద్ధిపై తాడిగడపలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుజన చౌదరి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. సుజనా ఫౌండేషన్ అడ్వైజర్ వేజెండ్ల శ్రీనివాసరావు పశ్చిమంలోని అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని చేయవలసిన అభివృద్ధి పనులను, ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. కాళేశ్వరరావు మార్కెట్ వద్ద నిత్యం ఏర్పడే ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని నైజాం గేటు వద్ద అండర్ పాస్, కేదారేశ్వరపేట నుంచి పాల ప్రాజెక్టు వరకు ఫ్లై ఓవర్ నిర్మాణం, మీసాల రాజారావు బ్రిడ్జి నుండి రైల్వే స్టేషన్ వరకు బీ ఆర్ టీ ఎస్ రోడ్డు విస్తరణ, షాదీ ఖానాల అభివృద్ధి, కొండ ప్రాంతంలో రిటైనింగ్

మిగతా 2లో

# ఆ భూములెవరూ కొనొద్దు



హైదరాబాద్: కంచ గచ్చిబౌలిలో భూములు ఎవరూ కొనొద్దని, ఒకవేళ ఎవరైనా కొన్నా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెనక్కి తీసుకుంటామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలలో అద్భుతమైన ఏకో పార్క్‌ను నిర్మించి సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు, హైదరాబాద్ నగర ప్రజలకు బహుమతిగా అందిస్తామని వెల్లడించారు. హైదరాబాదులో తమ పార్టీని ఏకపక్షంగా గెలిపించిన హైదరాబాద్ ప్రజలకు

మిగతా 2లో

## కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో

# మంత్రి టీజీ భరత్ భేటీ



2లో


- పలు రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర మంత్రితో చర్చించిన టి.జి భరత్
- అభివృద్ధి చెందుతున్న ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ గురించి చర్చించిన టి.జి భరత్

# ప్రజలకు ధైర్యం ఇచ్చేలా వరంగల్ సభ

- బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపు
- కరీంనగర్, ఆదిలాబాద్ నేతలతో భేటీ
- రజతోత్సవ బహిరంగసభ నిర్వహణపై నాయకులకు దిశానిర్దేశం బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపు
- కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లా నేతలతో భేటీ పార్టీ రజతోత్సవ



2



# మూడు రోజులలో వంద ఎకరాలలో విధ్వంసం

**- సుప్రీంకోర్టు ఆగ్రహం**

**హైదరాబాద్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంలో రేవంత్ సర్కార్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై సుప్రీం కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు కంచె గచ్చిబౌలి భూములపై చర్యలు నిలిపివేయాలని తెలంగాణ

మిగతా 2లో

# రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో భాగం

**- ప్రధాని మోడీ**



2

# అకాల వర్షం.. ఆగమాగం

అధికారులు స్పష్టం చేశారు. గురువారం రాత్రి వరకు అత్యధికంగా యాదాద్రిభువనగిరి జిల్లాలో నారాయణపూర్ మండలం పరిధిలో వర్షపాతం నమోదు అయినట్లు వెల్లడించింది. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అదేశించారు. జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ద
హైదరాబాద్ నగరంలోనూ ప్రజలకు ఎక్కడా ఇబ్బంది కలుగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి ఆదేశించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్యలు, విద్యుత్ సరఫరాలో అంతరయాలు లేకుండా విద్యుత్, జిహెచ్ఎంసి, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయం తో పని చేయాలన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయాలను వెంటనే పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ప్రజలు జాగ్రత్తగా ఉండండి :మంత్రి పొన్నం**

ఉపరితల ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్ లో ఒక్కసారిగా భారీ వర్షం కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఆయన ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షానికి చారిత్రక చార్మినార్ కట్టడం తూర్పు ఆగ్నేయం వైపు గల కొమ్ము మొదటి అంతస్థులోని కొంత భాగం పెచ్చులూడి పడింది. వర్షం ధాటికి భాగ్యలక్ష్మి మందిరం, చిల్లాకు మధ్యలో శిథిలాలు పడ్డాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవటం ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. గత కొన్ని నెలల కిందటే కొమ్ములకు రసాయన ప్రక్రియ చేపట్టి వాతావరణ కాలుష్యం కారణంగా కొమ్ములపై పేరుకుపోయిన నల్లటి పొరను తొలగించారు. తిరిగి కొత్త కట్టడంలా తీర్చిదిద్దారు. కాగా ఆలయ క్యాలైన్ వెళ్ళే దారిలో పడిన శిథిలాలను పూజారులు పక్కకు తొలగించారు. ఆలయంలో చైత్ర నవరాత్రి మహోత్సవాలు కొనసాగుతున్నాయి. అమ్మవారిని ప్రతి రోజు ఒక్కోరూపంలో అలంకరిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ సంఘటన జరగటంతో ఆలయ నిర్వాహకులు, భక్తులు ఉలిక్కిపడ్డారు. అయితే వర్షం కారణంగా పెచ్చులూడిన భాగానికి త్వరలో మరమ్మతులు చేపట్టనున్నట్లు భారత ఆర్కియాలజీ విభాగం అధికారులు తెలిపారు.

# ప్రజలకు ధైర్యం ఇచ్చేలా వరంగల్ సభ

గజ్వేల్: ప్రజలకు ధైర్యం ఇచ్చేలా వరంగల్ సభ ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. వరంగల్‌లో ఈనెల 27 నిర్వహించనున్న బిఆర్ఎస్ రజతోత్సవ కార్యక్రమాల నేపథ్యంలో పార్టీ అధినేత కెసిఆర్ సిద్దిపేట జిల్లా, మర్కుక్ మండలం, ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల పార్టీ ముఖ్య నాయకులతో గురువారం సమావేశమయ్యారు. పార్టీ రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణ అంశంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై పార్టీ అధినేత ఆ రెండు జిల్లాల ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కెసిఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ వింతైన పాలన సాగిస్తోందని దుయ్యబట్టారు. మార్పు కోరుకుంటూ ఆ పార్టీని అధికారంలోకి తెచ్చినా రైతుల కళ్ళలో కన్నీళ్లే మిగిలాయని విమర్శించారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలోనైనా తాను ఊహించలేదని అన్నారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ ఎంపిలు బోయినపల్లి వినోద్ కుమార్, జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ మంత్రి, కరీంనగర్ ఎంఎల్ఎ గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎంఎల్‌సి ఎల్.రమణ, ఎంఎల్ఎలు డా.కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్ రెడ్డి, అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, పార్టీ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు (కరీంనగర్ ), తోట ఆగయ్య (సిరిసిల్ల), జోగు రామన్న (ఆదిలాబాద్), బాల్క సుమన్ (మంచిర్యాల), మాజీ ఎంఎల్ఎలు వొడితెల సతీష్ కుమార్, రసమయి బాలకిషన్, సుంకే రవి శంకర్, దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, పుట్టా మధు, కల్వకుంట్ల విద్యాసాగర రావు, నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల వంశీధర్ రావు, పార్టీ జిల్లాల నాయకులు దావా వసంత, చల్మెడ లక్ష్మీనరసింహారావు, జాన్సన్ నాయక్, రామకృష్ణారెడ్డి, రమాదేవి, కిరణ్ కొమ్మెర, విలాస్, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు అవసరాల దృష్ట్యా దుర్గగుడి సమగ్ర అభివృద్ధి !!

వాల్ నిర్మాణం, ఏలూరు కాలువ, బందర్ కాలువ గట్టుల సుందరీ కరణ స్ట్రామ్ వాటర్ డ్రైనేజీల నిర్మాణం ఇల్లు లేని నిరుపేదలకు టిడ్కో ఇల్లు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణ ను కోరగా సానుకూలంగా స్పందించారు.ఇంద్రకీలాద్రి అభివృద్ధిపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ నిపుణులకు టెక్నికల్ టీం కనకదుర్గ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి చేపట్టబోయే పనుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ కనకదుర్గమ్మ ఆలయం, పశ్చిమ లోని ఇతర ఆలయాల అభివృద్ధికి నివేదిక సిద్ధం చేశామన్నారు. భవిష్యత్తులో భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మాస్టర్ ప్లాన్ లో పలు సూచన చేసామన్నారు. కేంద్రం ఇచ్చే పథకాలను దృష్టిలో పెట్టుకొని ఐదు కోట్ల పైన రాబడి వచ్చే దేవాలయాలను అభివృద్ధి పరుస్తామన్నారు. రెండో ఘాట్ రోడ్, మల్టీ లెవెల్ పార్కింగ్, క్యూలైన్ల ఆధునీకరణ , ఎలివేటెడ్ క్యూ లైన్ల నిర్మాణం తదితర అంశాలను ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామన్నారు.
వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ%ా% రోగులకు వైద్యం అందించే విషయంలో సుజనా చౌదరి చేసే ప్రయత్నాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు డిజిటల్ వ్యసనాలకు లోను కాకుండా నషా ముక్త విధానాన్ని ప్రవేశపెడుతున్నామన్నారు. పశ్చిమ లోని ప్రభుత్వ స్థలాలని గుర్తించి క్రీడా ప్రాంగణాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులను 50% ప్రజలకు పూర్తి చేశామని 1% అనుమానిత కేసులను గుర్తించామన్నారు. ఆయుష్ మీద కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు.
ఈ కార్యక్రమంలో కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ,ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ , కోగంటి రామారావు, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ బి పాండురంగారావు, సుజనా ఫౌండేషన్ ఆపరేషన్స్ హెడ్ వీరమాచనేని కిరణ్ , హరీష్, టెక్నికల్ టీం సభ్యులు బోరా శ్రీనివాస్ నాయుడు,విఎంసి, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులుసిబ్బంది పాల్గొన్నారు.

# మూడు రోజులలో వంద ఎకరాలలో విధ్వంసం

ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై స్టే మంజూరు చేసింది.. కంచ గచ్చిబౌలి భూముల అంశంపె సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఈ రోజు మధ్యాహ్నం తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను పంపారు. హైకోర్టు నివేదికను జస్టిస్ గవాయ్ ధర్మాసనం క్షుణ్ణంగా పరిశీలించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇది చాలా కీలకం అయిన అంశమని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారానికి సంబంధించి అంశాలను అమికస్ క్యూరీ.. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు ఉంచింది.

**సుప్రీంకోర్టు ప్రశ్నల వర్షం..**

ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)ని సర్వోన్నత న్యాయస్థానం ప్రతివాదిగా చేర్చగా.. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటిని ప్రశ్నల వర్షం కురిపించింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా, జేసీబీలతో చెట్లను తొలగించే ముందు అయినా సీఈసీ అనుమతి తీసుకున్నారా..? అని నిలదీసింది. రాష్ట్రంలో ఏదైనా ఉల్లంఘన జరిగితే సీఎస్‌దే బాధ్యతని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

**సుప్రీంకోర్టు ఆగ్రహం**

ఒక్కే రోజులో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని సుప్రీం కోర్టు సీరియస్ అయ్యింది. తమ ప్రశ్నల అన్నింటికి సీఎస్ సమాధానం చెప్పాలని సుప్రీం ఆదేశించింది. అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణను ఈ నెల 16కి వాయిదా వేస్తూ తీర్పునిచ్చింది. చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోలేరని.. తెలంగాణ సీఎస్ పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్ల నరికివేతగా సుమోటోగా విచారణ చేపట్టామని.. హైకోర్టు రిజిస్ట్రార్ ను ప్రత్యక్ష పరిశీలనకు పంపించి నివేదిక తెప్పించుకున్నామని పేర్కొంది.. ఆ రిపోర్టును పరిగణనలోకి తీసుకున్నామని జస్టిస్ గవాయ్ ప్రకటించారు. కాగా,నెల రోజులల ఒక కమిటీ వేసి ఆ భూములపై సర్వే చేయించాలని ఆదేశించింది.. ఆరు నెలల లోపు నివేదిక తమకు చేరాలని కూడా ఆదేశించింది

**అన్నీ నిలుపుదల చేయండి..**

ఇదే అంశంపై ఈ రోజు పొద్దున సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. మధ్యాహ్నం 3.30 గంటల్లోగా నివేదిక అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. 30 ఏళ్లుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఈ భూమి వివాదంలో ఉందని ప్రభుత్వ తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అసలు ఎక్కడా.. అటవీ భూమి అని ఆధారాలు లేవని ప్రభుత్వ తరుపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. తాజాగా మరోసారి ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వ చర్యలు అన్నీ నిలుపుదల చేయాలని ఆదేశించింది.

# తక్షణం పనులు ఆపండి

- కంచ గచ్చిబౌలి భూముల్లోప్రభుత్వ తీరుపై సుప్రీం ఆగ్రహం
- మూడు రోజుల్లో 100 ఎకరాల్లో చెట్ల నరికివేత చిన్న విషయం కాదు చట్టాన్ని
- చేతుల్లోకి ఎలా తీసుకుంటారని ప్రశ్నించిన జస్టిస్ గవాయి చెట్ల నరికివేతకు
- అనుమతి తీసుకున్నారా అని నిలదీసిన న్యాయమూర్తి తదుపరి ఆదేశాలు
- ఇచ్చే వరకు ఒక్క చెట్టూ కూల్చవద్దని ఆదేశం హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలోని
- ఫోటోలు అక్కడి పరిస్థితికి అద్దంపడుతున్నాయని వ్యాఖ్య ఉల్లంఘనలు
- జరిగితే సిఎస్ వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని స్పష్టీకరణ సిఎస్‌ను ప్రతివాదిగా
- చేర్చిన సుప్రీం కోర్టు అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి
- ఆదేశం సుమోటోగా కేసు నమోదు ఈ నెల 16 వరకు కేసు వాయిదా



హైదరాబాద్ : కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ తీ రుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కీల క ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు ఇ చ్చేంత వరకు అన్ని రకాల చర్యలు నిలిపివేయాల ని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గ చ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో గురువారం విచారణ జరిగింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పను లు చేపట్టొదంటూ స్టే విధించింది. సర్వోన్నత న్యా యస్థానం ఆదేశాల మేరకు గురువారం మధ్యా హ్నం తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను పంపారు.
హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని పేర్కొంది. ఈ వ్యవహారానికి సంబంధించి వార్తా కథనాలను అమికస్ క్యూరీ.. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు మెన్షన్ చేసింది. ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని అత్యున్నత న్యాయస్థానం ప్రతివాదిగా చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరమేంటని ప్రశ్నించింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా, చెట్లు కొట్టే ముందు సిఇసి అనుమతి తీసుకున్నారా..? అని నిలదీసింది. ఒక్క రోజులో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని తెలిపింది. తమ ప్రశ్నలకు సిఎస్ సమాధానం చెప్పాలని సుప్రీం ఆదేశించింది. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలో ఉందని సర్వోన్నత న్యాయస్థానంలో విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకొవచ్చారు. అటవీ భూమి (ఫారెస్ట్ ల్యాండ్) అని ఆధారాలు లేవని న్యాయస్థానానికి తెలిపారు. హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వడం లేదని, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది.
16కు వాయిదా : కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణను ఈ నెల 16కి వాయిదా వేసింది. ప్రభుత్వం మార్చి 15న వేసిన కమిటీలోని అధికారులు కూడా జవాబు చెప్పాలని ఆదేశించింది. ఉల్లంఘనలు జరిగితే సిఎస్ వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలుపుతూ మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది.హైకోర్టులోనూ విచారణ : మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సియు విద్యార్థులు దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టులో గురువారం కూడా విచారణ జరిగింది. బుధవారం రోజున ఒకరోజు పనులు ఆపాలని ఆదేశించిన ధర్మాసనం ఈనెల 7 వరకు ఎలాంటి పనులు చేపట్టవద్దని ఆదేశించింది.సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు గురువారం ఉదయం హైకోర్టు రిజిస్ట్రార్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూములను పరిశీలించారు. దాదాపుగా ఐదు కిలోమీటర్ల కాలినడకన పర్యటించి వివరాలు సేకరించారు.

# అందుకే రెడ్ బుక్ పేరెత్తాను

చేశాం. అక్కడ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి 50 వేల ఎకరాల భూములు ఇచ్చేందుకు తమ రైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. దానిపై రిలయన్స్ డైరక్టర్ స్పందించి 50 ప్లాంట్లు అక్కడే ఏర్పాటుచేస్తామని అన్నారు. కరవు ప్రాంతంలో పెద్దఎత్తున యువతకు ఉపాధి కల్పించేందుకు ఇటువంటి ప్రాజెక్టులు తెస్తుంటే వైసీపీ వారికి కడుపు మంట దేనికి? బొబ్బలు వస్తాయంటూ దానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ దుష్ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే అటువంటి వారిని రెడ్ బుక్ లోకి ఎక్కిస్తానని చెప్పా.

**జగన్‌కు సొంతవాళ్లను కలిసేందుకే తీరికలేదు**

సొంత చెల్లి, తల్లికి న్యాయం చేయలేని వారు మాకు చెబుతారా? ప్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే ఉంటాయి. తప్పుచేశారు కనుక ఆయన ధైర్యంగా ప్రజల్లో తిరగలేకపోతున్నాడు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ సెక్యూరిటీ జగన్ కు కల్పించాం. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఎవరినీ కలవలేదు, ప్రతిపక్షంలోకి వెళ్ళిన తరువాత కూడా కనీసం కార్యకర్తలను కలిసే సమయం జగన్ కు లేదు. ప్రజలను కలిసే ఓపిక ఆయనకు ఎక్కడుంది?
ప్రజాసమస్యలపై చిత్తశుద్ధి ఉంటే ఐదేళ్లు ఆయన నివసించే ప్రాంతంలో ప్రజల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదు? పైగా ఆయన ఇంటిదారి కోసం పేదోళ్ల ఇళ్లను కూల్చారు. పేదలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం మాది. మాతో అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడలేక కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో మా ప్రభుత్వం పారదర్శకంగా దర్యాప్తు చేస్తోంది. తప్పుచేసిన వారు ఎవరైనా వదిలే ప్రసక్తిలేదని స్పష్టంచేశారు.

# కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మంత్రి టీజీ భరత్ భేటీ

**కర్నూలు :** కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా కర్నూలు నుండి ముంబైకి, కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైలు సర్వీసులను ప్రవేశపెట్టాలని కేంద్ర మంత్రిని కోరినట్లు టి.జి భరత్ తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు కర్నూలు రాజధానిగా ఉన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఈ ప్రాంతాన్ని రైల్వే పరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని విన్నవించారు.
దీంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌లో ఎన్నో పరిశ్రమలు రానున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు. భవిష్యత్తులో ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా ఓర్వకల్లు మారబోతుందన్నారు. ఈ ప్రాంతానికి దేశంలోని ప్రధాన నగరాలతో రైలు రాకపోకలు ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు టి.జి భరత్ తెలిపారు. ఈ రైల్వే సౌకర్యాలపై తప్పకుండా పరిశీలిస్తామని ఆయన చెప్పారన్నారు.

# రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో భాగం

బిమ్స్‌టెక్ సదస్సులో భాగంగా ప్రధాని మోడీ థాయ్‌లాండ్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో భేటీ అయ్యారు. థాయ్ ప్రజల జీవితాల్లో రామాయణ ఇతిహాసం లోని గాథలు భాగమని మోడీ అన్నారు. దక్షిణాసియా, ఆగ్నేయాసియా ప్రాంతాలకు చెందిన 7 దేశాల సమాగమం అయిన బంగాళాఖాత ప్రాంత బహుళ రంగ, సాంకేతిక, ఆర్థిక సహకార (బిమ్‌స్టెక్) సదస్సు కోసం రెండు రోజుల పాటు గురువారం మోడీ థాయ్‌లాండ్‌కు వెళ్లారు. ప్రధానుల భేటీ తరువాత మోడీ మాట్లాడుతూ " భారత్‌థాయ్‌లాండ్ మధ్య శతాబ్దాలుగా సంబంధాలు కొనసాగుతున్నాయి. సాంస్కృతక, ఆధ్యాత్మిక సంబంధాలతో బలమైన బంధం ఏర్పడింది. బౌద్ధమతం వ్యాప్తి మన ప్రజలను అనుసంధానించింది. అయుతయ నుంచి నలంద వరకు మేధావులు రాకపోకలు సాగించారు. రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో ఒక భాగమయ్యాయి. సంస్కృతం, పాళీ భాషల ప్రభావం నేటికీ ఇరువురి సంప్రదాయాల్లో ప్రతిబింబిస్తుంది. నా పర్యటన సందర్భంగా 18 వ శతాబ్దపు రామాయణ కుడ్య చిత్రాల ఆధారంగా ఒక స్మారక స్టాంపును విడుదల చేసిన థాయ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను " అని హర్షం వ్యక్తం చేశారు. భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీ . ఇండోఫసిఫిక్ విజన్‌లో థాయ్‌లాండ్‌ది కీలక పాత్ర అని మోడీ అన్నారు. తమ రెండు దేశాలు అభివృద్ధి వాదాన్ని సమర్థిస్తాయని , విస్తరణ వాదాన్ని కాదని చైనాను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఇటీవల సంభవించిన భూకంపంలో మృతి చెందిన వారికి భారత్ తరఫున సంతాపం తెలియజేశారు. ఈ సాయంత్రం ఆయన బిమ్‌స్టెక్ సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తోపాటు థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. బ్యాంకాక్ పర్యటనలో భాగంగా మోడీ పదవ 'రామ' గా కూడా ప్రసిద్ధుడైన థాయ్ రాజు మహా వజిరలాంగ్‌కోమ్‌ను కలుస్తారు.

# సర్కారుకు కంటి పరీక్ష

**- ప్రత్యేక డ్రైవ్ నిర్వాహణకు పీఎంల కొరత**

**- ఉన్నది ఇద్దరే, కావాల్సింది 26 మంది**

**- సోమవారం నుంచే ఆరేళ్లలోపు చిన్నారులకు కంటి పరీక్షలు**



**హైదరాబాద్:** చిన్నారుల స్క్రినింగ్ పరీక్షలకు సిబ్బంది కొరత వెంటాడుతుంది. జిల్లాలో 28 మంది పీఎంఓ(ప్రిన్సిపల్ మెడికల్ ఆప్తల్మాలజీ ఆఫీసర్) వైద్యులు అవసరముండగా కేవలం ఇద్దరు మాత్రమే ఉండటం మూలానా గడువులోగా పూర్తయ్యేనా అనే సందేహం వెంటాడుతంది. ఇదిలా ఉండగా జిల్లాలోని ఆరేళ్లలోపు చిన్నారులకు మూడు నెలల్లోగా కంటి పరీక్షలు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో సిబ్బంది కొరతతో వైద్యాధికారులు ఆలోచనలో పడ్డారు. జిల్లాలో ఇరవై ఎనిమిది బృందాలుగా మూడు నెలల్లో ఆరేళ్లలోపు చిన్నారులకు స్క్రినింగ్ పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. ఇందులో భాగంగా ప్రతి బృందంలో పీఎంఓ, ఏఎన్ఎం, మెడికల్ అధికారి, ఫార్మసిస్టులు ఒక్కొక్కరు చొప్పున ఉండాల్సి ఉంది. కానీ సిబ్బంది కొరత వల్ల ఇద్దరు మాత్రమే పీఎంలు ఉండగా, ప్రస్తుతం ఇతర సర్వేల మూలాన ఏఎన్ఎంల కొరత కూడా అధికంగా ఉంది.

**917 అంగన్‌వాడీ కేంద్రాల్లో...**

ఆరేళ్లలోపు చిన్నారుల్లో కంటి సమస్యలను గుర్తించి ఆదిలోనే ఆ సమస్యను అంతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ఆర్‌బీఎస్‌కే నిర్వహిస్తున్న ఈ స్క్రినింగ్‌లో జిల్లాలోని 917 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులు పాల్గొననున్నారు. అంగన్‌వాడీ టీచర్ల సహకారంతో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. సోమవారం నుంచి కింగ్‌కోటీ, నాంపలి రెండు ప్రాంతాల్లోని సెంటర్లలో ప్రస్తుతానికి ప్రారంభించనున్నారు. ఈ కంటి పరీక్షలను జిల్లా కలెక్టర్, వైద్యాధికారి ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. చిన్నారుల్లో వచ్చే కంటి సమస్యలను గుర్తించి తీవ్రతను బట్టి తదుపరి చికిత్సనందించనున్నారు.

## దుర్గం చెరువులో సన్నబియ్యం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కృష్ణ.....



సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా.... వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండలం దుర్గంచెరువు గ్రామంలో సన్న బియ్యాన్ని మోమిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు కృష్ణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేసే ఆలోచన చేసిందని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో దుర్గం చెరువు గ్రామ. విలేజ్ అధ్యక్షుడు రమేష్ . డీలర్ నాగయ్య. సత్యనారాయణ గౌడ్. జనార్ధన్. బంటు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు



## రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డీ కొమురయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి



సత్యమేవజయతేబినారాయణఖేడ్భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా, ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తు ఆయన అడుగు జడలో నడవాలి అని యువత కు పిలుపు ఇచ్చిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి వారితో పాటు నర్సిములు. మల్గొండ.పరుశరామ్ రాథోడ్. అనిల్, బి రాజు,రవీందర్ , బీమ్మన్న,నవనాథ్. తదితరులు పాల్గొన్నారు

## బాధితులకు ఆపన్న హస్తం సీఎం ఆర్ ఎఫ్ కాంగ్రెస్ నాయకులు సదానందం



సత్యమేవ జయతే/హత్నూర: రోడ్డు ప్రమాదాలు, వివిధ అనారోగ్యాల బారిన పడ్డ నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సీఎం ఆర్ ఎఫ్ నిధి ఆపదిలో ఉపయోగపడుతుందని మండల కాంగ్రెస్ నాయకులు మీనంపల్లి సదానందం అన్నారు. గురువారం ముచర్లలో షేక్ కాసీమ్ బీ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స కొరకు సీఎం ఆర్ ఎఫ్ కు అర్జీ పెట్టుకోగా మంజూరైన రూ:55000 చెక్కును ఆమె భర్త షేక్ బాలేశాబ్ కు అందచేసారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం ఆర్ ఎఫ్ నిధులను ప్రభుత్వం మంజూరు చేయడం గర్వించ దగ్గ విషయం అన్నారు. అందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి లు సహకరిచారన్నారు. ఆర్థిక సహాయం చేసిన ప్రభుత్వానికి నాయకులకు లబ్ధిదారులు కృత్ణతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిషన్ రావు, మాజీ ఎస్ ఎం సి ఛైర్మెన్ తాలక సుధాకర్, కాంగ్రెస్ నాయకులు దశరథ్, సీహెచ్ రాజు, గ్రామ పెద్దలు శ్రీకాంత్, సీ హెచ్.శంకరయ్య,రామకృష్ణ లు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి చేతుల మీదుగా 13,15,000 చెక్కుల పంపిణీ..

సత్యమేవ జయతే/హత్నూర:

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ మంజూరైన 13,15,000 చెక్కులను తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారు అందజేశారు.లబ్ధిదారులు ప్రభుత్వ సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, తమ కుటుంబాలకు ఈ సహాయం ఎంతో దోహదం చేస్తుందనీ అన్నారు. ప్రజా సంక్షేమమే తన ప్రథమ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తానని ఆవుల రాజిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమానికి నిబద్ధతతో పని చేస్తుందని, ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,టిపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం.ఏ.హకీం,మండల పార్టీ అధ్యక్షులు కర్రె క్రిష్ణ, విట్టల్ రెడ్డి,సత్యం,హరీష్ వర్ధన్,వీరాస్వామి,ఆంజనేయులు, క్రిష్ణ,సురేందర్ రెడ్డి,శ్రీను నాయక్,సాదిక్,భాస్కర్,పయాజ్,యాదవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి HCU లోకి JCB లు- ప్రజాసంఘాల నాయకుల వద్దకు పోలీసులు...

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ HCU లో కొనసాగుతున్న ఆందోళనల పోరాటాలు నేటి విద్యార్థి సంఘాల చలో సెక్రటేరియట్, ఉమెన్ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం వంటి కార్యక్రమాల రిత్యా ప్రజాసంఘాల నాయకుల వాయిస్ అణచివేయడం కోసం ముందస్తు అరెస్టులు. ప్రగతిశీల మహిళా సంఘం POW రాష్ట్ర కార్యదర్శి వై గీత, %AIKMS% జిల్లా అధ్యక్షులు వై మహేందర్ ను వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉదయం 3:30 కి ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అర్ధరాత్రి నుండి అక్రమంగా విద్యార్థి, ప్రజా సంఘాల నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం రాష్ట్రంలో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత చీకటి విధ్వంసాలే కొనసాగుతున్నాయి మొత్తం భూముల పైన పడటం అభివృద్ధి పేరుతో పేదల నుండి భూముల గుంజుకోవడం ప్రభుత్వ భూములు అమ్ముకోవడం వంటి చర్యలను తెలంగాణ పౌర సమాజం సహించలేక ప్రశ్నిస్తే నిర్బంధించడం ప్రశ్నించే గొంతులను, ప్రజా సంఘాలను వాణిచివేయడం సరైనది కాదు రాష్ట్ర లో ప్రభుత్వాన్ని నడపడానికి ఆదాయం కావాలని అడ్డగోలుగా ప్రభుత్వ భూములు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం, గ్రామాలలో బెల్ట్ షాపులతో మద్యం ఏరులై పారిస్తూ ఆదాయాన్ని పెంచుకోవడం దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితి ప్రభుత్వాన్ని నడపడానికి ఒక వైపు



డబ్బులు లేవని చెప్తూనే మరోవైపు అనవసరమైనటువంటి ఖర్చులు చేస్తూ రాష్ట్రంలో స్త్రీల యొక్క అందాల సుందరీకరణ పోటీలు ఏ ప్రయోజనాల కోసం పెడుతున్నారని విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేయడానికి నిధులు కేటాయించకుండా కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల కనీస వేతనం కోసం మాట్లాడుతున్న పట్టించుకోకుండా, ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ పెండింగ్ లో ఉండి జూనియర్, డిగ్రీ కాలేజీలో మూతపడడానికి సిద్ధంగా ఉన్నాయి. విద్యారంగానికి నిధులు కేటాయించమని అడిగిన విద్యార్థుల మీద లాటి జులపిస్తూ ప్రజా పోరాటాలను ఉద్యమంల పురిటిగడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల అణచివేస్తూ కాంక్షలు పెడుతూ విద్యార్థి, ప్రజా సంఘాల ఉద్యమాలను ఆపలేరు రేవంత్ సర్కార్ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలి యూనివర్సిటీ భూములను వేలం వేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. తెలంగాణ రాష్ట్రంలో పర్యావరణాన్ని కాపాడాలి అడవులను జీవో వైవిధ్యాన్ని కాపాడాలి అటవీ విధ్వంసక చర్యలను మానుకోవాలి.

# డంపింగ్ యార్డ్ ప్రభుత్వం తొలగించే నిర్ణయం తొందరగా తీసుకోకుంటే గ్రామ ప్రజలమంతా కలిసి ప్రత్యక్షంగా మేమే తొలగించేస్తా....

### సామరస్యంగా గాంధేవాదంతో నిరవధిక సమ్మెలు చేస్తుంటే ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదని ఆగ్రహించిన గ్రామాల మహిళలు ప్రజలు ప్రత్యేకంగా పోరాటానికి సిద్ధమవుతున్నారు..

### ఉద్యమాల పురికి గడ్డ పునికి ఉచ్చుకున్న నల్లవల్లి గ్రామ ప్రజల నిర్ణయం మేరకు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం కావాలి...





సత్యమేవ జయతే - గుమ్మడిదల డంపింగ్ యార్డ్ ప్రభుత్వం తొలగించే నిర్ణయం తొందరగా తీసుకోకుంటే గ్రామ ప్రజలమంతా కలిసి ప్రత్యక్షంగా మేమే తొలగిస్తామని సామరస్యంగా గాంధీయవాదంతో నిరవధిక సమ్మెలు చేస్తుంటే ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదని ఆగ్రహించిన గ్రామ ప్రజలు మహిళలు యువకులు రైతులు ప్రత్యక్షంగా పోరాటానికి సిద్ధం కావాలని ఉద్యమాల పురిటిగడ్డ పునికిబుచ్చుకున్న నల్లవల్లి గ్రామ ప్రజల నిర్ణయం మేరకు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమయ్యే సమయం ఆసన్నమవుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు గురువారం నాటికి 58 రోజులు నిరవధిక సమ్మెలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులతో పాటు ప్రాంత ప్రజా ప్రతినిధులు కనీసం పట్టించుకోవడం లేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు కేవలం జిల్లా సిపిఐ(ఎం) పార్టీ నాయకుల మద్దతుతో ఇన్ని రోజులు సామరస్యంగా గాందేయ మార్గంలో నిరవధిక సమ్మెలు కొనసాగించామని ఇక రాష్ట్ర ప్రభుత్వం సామరస్యంగా వెళితే స్పందించకపోవడంతో మండల ప్రజలమంతా కలిసి ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది వెంటనే మరో కారంచేడు ఉద్యమం లాగా కాకముందే రాష్ట్ర ప్రభుత్వం పచ్చని పల్లెటూరు వాతావరణం లో విషం చిమ్మే దంపు యార్డును ఏర్పాటు చేస్తే సామాన్య రైతులు మహిళలు కూడా ఊరుకునే పరిస్థితిలో లేమంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రజా పాలన పేరుతో ప్రభుత్వం కొలువుతీరిన నూతన ప్రభుత్వం కనీసం ప్రజల సమస్యలు పరిష్కరిస్తారాని గత 58 రోజుల నుండి నిరవధిక సమ్మెలు చేసుకుంటూ సంబంధిత శాఖ అధికారులందరి వద్దకు వెళ్లి తమ గోడును ప్రాంతంకు జరిగే నష్టాన్ని వివరించినట్లు తెలిపారు ఎక్కడ వెళ్లిన నాడు నేడు అంటూ కాలయాపన చేస్తున్నారని ప్రాంత ప్రజల ఓపిక నశించిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇక ప్రత్యక్ష పోరుకు దిగితేనే ప్రభుత్వం దిగివస్తుందని రానున్న రెండు మూడు రోజుల్లో ప్రణాళిక సిద్ధం చేసుకుని రంగ ప్రవేశం చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమాలోచన చేసి ప్రాంత ప్రజలు రైతుల మనోభావాలను గుర్తించి వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డంపింగ్ యార్డ్ ను తొలగిస్తున్నట్లు ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు.

# నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి చేతుల మీదుగా 13,15,000 చెక్కుల పంపిణీ..





సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ మంజూరైన 13,15,000 చెక్కులను తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారు అందజేశారు.లబ్ధిదారులు ప్రభుత్వ సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, తమ కుటుంబాలకు ఈ సహాయం ఎంతో దోహదం చేస్తుందనీ అన్నారు. ప్రజా సంక్షేమమే తన ప్రథమ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తానని ఆవుల రాజిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమానికి నిబద్ధతతో పని చేస్తుందని, ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,టిపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం.ఏ.హకీం,మండల పార్టీ అధ్యక్షులు కర్రె క్రిష్ణ, విట్టల్ రెడ్డి,సత్యం,హరీష్ వర్ధన్,వీరాస్వామి,ఆంజనేయులు, క్రిష్ణ,సురేందర్ రెడ్డి,శ్రీను నాయక్,సాదిక్,భాస్కర్,పయాజ్,యాదవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం







సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని నవాబుపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం 25వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలలో భాగంగా గురువారం రెండవ రోజున కళ్యాణోత్సవం జరిగింది చుట్టుపక్కల గ్రామాల భక్తులు. అధిక సంఖ్యలో హాజరై ముక్కులు చెల్లించుకున్నారు. వేద పండితులచే మంత్రోత్సవాల మధ్యన లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భగవద్గీత పఠనం, హెూమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహాల ఊరేగింపు పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో మండలంలోని వివిధ గ్రామాలతో పాటు, కామారెడ్డి మహబూబ్ నగర్, షాద్నగర్, వికారాబాద్, తదితర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువతి యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఢిల్లీ కమిషన్ల కోసమే సెంట్రల్ యూనివర్సిటీ భూముల మీద రేవంత్ రెడ్డి కన్ను.

## బి. ఆర్ ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగల అశోక్..

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.వికారాబాద్.అవగాహన లేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినాక ప్రజలను మోసం చేస్తున్నారు.2003 లో రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడు ఐ ఎం జి భారత్ అనే కంపెనీకి రెండు కోట్లకు అమ్ముకుంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కోర్టులో కేసు నడుస్తున్న సందర్భంగా రాజశేఖరరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి రోశయ్య మరియు పది సంవత్సరాలు తెలంగాణ మాధ్య ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అందరు కలిసి కాపాడుకుంటూ వచ్చిన ఈ భూములను అమ్ముకో ప్రయత్నిస్తున్న రేవంత్ రెడ్డి

యూనివర్సిటీ భూముల పట్ల అక్కడ విద్యార్థులు నిర్వహిస్తున్న ఆందోళన వారికి మద్దతిస్తున్న ప్రజల పైన రేవంత్ రెడ్డి రాజకీయ బుడదచల్లి ఆయన వంకర బుద్ధి చూపిస్తున్నారు

విద్యార్థుల ఉద్యమాలకు కూడా రాజకీయాలు ఆపాదించి కాలం కడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజులో ప్రజలే బుద్ధి చెపుతారని అన్నారు

1969 తొలి దశ తెలంగాణ ఉద్యమ కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అన్యాయంకి గురైన తెలంగాణ రాష్ట్రాన్ని పోరాటంలో భాగంగా అప్పటి ప్రభుత్వం హైదరాబాద్కు సెంట్రల్ యూనివర్సిటీ ఇవ్వడం జరిగిందిహైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భారతదేశంలో



ఉన్నటువంటి 29 రాష్ట్రాల నుంచి విద్యార్థులు పిహెచ్డీలు చేస్తూ ప్రపంచవ్యాప్తంగా యూనివర్సిటీ పేరు నిలబెడుతున్నారు. అలాంటి యూనివర్సిటీ పైన రియల్ ఎస్టేట్ చేసి డబ్బులు సంపాదించాలని ఈ ముఖ్యమంత్రి కి వచ్చిన దిక్కుమాలిన ఆలోచన అన్నారు

దేశవాప్తంగా తెలంగాణ ఉన్న రాష్ట్రాలలో కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తెస్తే ఈ ముఖ్యమంత్రి దేశంలో తెలంగాణ పరువు తీసేలా యూనివర్సిటీ భూములు అమ్ముకోవడం ఏమిటి అన్నారుగత పది సంవత్సరాలుగా ఆ భూముల కోసం పోరాటం చేసిన కేసీఆర్ గారిని బిజెపి పార్టీ ఎంపీ ఈటెల రాజేందర్ అభినందిస్తున్నప్పుడు అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి కాలేదు నేనే సాధించిన నేనే కొట్లాడిన అని గొప్పలు చెప్పుకోవడం రేవంత్ రెడ్డికి తగదు అన్నారు

ఈ కాంగ్రెస్ హైడ్రా వల్ల తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం కుందేలు ప్రజలందరూ ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి ఏకంగా యూనివర్సిటీ భూములే అమ్మడం సరే ఇది కాదు అని అభిప్రాయపాడారుకోర్టుకు సెలవులు ఉన్నాపండుగ రోజులు చూసి పుష్ప సినిమా స్మగ్లర్ లెక్క రాత్రిపూట అడవి జంతువులను ఇబ్బంది పెట్టే విధంగా బుల్డోజర్లతో భూములు కాజేస్తున్న రేవంత్ సర్కార్ ఆలోచన విరమించుకోవాలి లేకుంటే ప్రజలు తగిన బుద్ధి చెప్తారు.

## ప్రతి పేదవానికి నాణ్యమైన సన్నబియ్యాన్ని అందించాలి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లానవాబ్ పేట్ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చౌక ధరల దుకాణంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులుకాలే యాదయ్య

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పంపిణీ పథకంలో భాగంగా చౌక ధరల దుకాణాల ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అనంతరం నవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన %=o%.20,02,320/- (రూపాయలు ఇరవైలక్షల రెండువేల మూడువందలఇరవై) విలువ గల 20 కల్యాణ లక్ష్మీ / షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఊరుకొండ పేట గ్యాంగ్ రేప్ ఘటన మహిళలకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విఫలం: సాయి మహరాజ్

సత్యమేవ జయతే – నాగర్ కర్నూల్నాగర్ కర్నూల్ : ధర్మ సమాజ్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఊరుకోండ పేట గ్యాంగ్ రేప్ ఘటన స్థలాన్ని చేరుకొని ఆలయాన్ని సందర్శించి ఆలయ గారిని కలిసి సంఘటన పై వివరాలు అడిగి బాధిత మహిళకు న్యాయం చేయాలని తెలియచేశారు, కల్వకుర్తి డీఎస్పిగారిని కలిసి బాధిత మహిళ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని అత్యాచారానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాధిత మహిళ కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముందు ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు సాయి మహరాజ్, కల్వకుర్తి కంటెస్టెంట్ ఎమ్మెల్యే క్యాండిడేట్ వంకేశ్వరం రమేష్, బల్మూరు మండల నాయకులు రవి, చారకొండ మండలం అధ్యక్షుడు చంద్రశేఖర్, మాడుగుల మండల నాయకులు హరి,జయేందర్, మహేష్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింగ్ రాజ్



సత్యమేవ జయతే/హత్నూర:ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత నర్సింగ్ రాజ్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని అన్ని మండల కేంద్రాలలో ప్రతి గ్రామంలో అధికారికంగా చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ జీవిత చరిత్ర దేశానికి సమాజానికి ఆయన చేసిన సేవలు కృషి అమోఘమని అందుకనే రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని అధికారికంగా చేపట్టాలని ఆయన వినతి పత్రంలో కోరడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టకపోతే దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆదోని చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు డి కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి యు భూముల కొనుగోలుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం హర్షించదగ్గ పరిణామం...



వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ..... సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా

గురువారం సుప్రీంకోర్టు, హెచ్ సి యు 00 ఎకరాల భూములపై స్టే విధించడం చాలా సంతోషకరం.

ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక చెంపపెట్టు.

హైడ్రా విషయంలో కూడా రాష్ట్ర హైకోర్టు ఎన్నోసార్లు తెలంగాణ ప్రభుత్వంను తప్పు పట్టింది.

హెచ్ సి యు భూముల్లో చెట్ల నరికివేత తక్షణమే ఆపాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడం హర్షించదగ్గ పరిణామం.

ఇది హెచ్ సి యు విద్యార్థుల, ప్రొఫెసర్ల మరియు పర్యావరణ ప్రేమికుల విజయం.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ప్రభుత్వ భూముల అమ్మకాలను ఆపివేయాలి.

## ఘనంగా చత్రపతి శివాజీ వర్ధంతి



సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ భారతమాత వీర ఖడ్గం మారట యోధుడు మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి చత్రపతిగా కీర్తి గడించిన భారతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. మహా గొప్ప మేధావి దేశభక్తుడు దేశంలో హిందూ సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని దృఢ సంకల్పంతో పనిచేసిన ఏకైక వ్యక్తి చత్రపతి శివాజీని అన్నారు.నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే


### రాజ్యాంగ పరిరక్షణకు కృషి

**- గురువారం రోజు వేములవాడ విలీన గ్రామమైన 5, 6 వార్డులలో**

**కాంగ్రెస్ పార్టీ నాయకుల పాదయాత్ర**




సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : గురువారం రోజు వేములవాడ విలీన గ్రామమైన 5,6 వార్డులలో జై భీమ్ జై బాపు జై సమిధన్ పాదయాత్రను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ అవేజ్, వేములవాడ ఇన్చార్జ్ చంద్రకళ మాట్లాడుతూ బిజెపి టిఆర్ఎస్ లు రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నాయని వారన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బిజెపి, టిఆర్ఎస్ రెండూ ఒకటేనని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అధికార ఖర్చు 15 నెలల అవుతుంది 15 నెలల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు ప్రతి పేదవాడికి అన్ని సంక్షేమ పథకాలు అందాలని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని వారన్నారు. ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందిస్తున్న ఘనత ఈరోజు కాంగ్రెస్ పార్టీ అని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ప్రజలను వారిని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరం రాకేష్ పట్.

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ మెయిల్‌కు బాంబు బెదిరింపు.. కలెక్టరేట్‌లో టెన్షన్



సత్యమేవ జయతే - నాగర్ కర్నూల్నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ కలెక్టర్ మెయిల్ కు గురువారం బాంబు బెదిరింపు మెసేజ్ కలకలం రేపింది. అల్లాహు అక్బర్ అనే పేరుతో మెసేజ్ రాగా అధికారులు మధ్యాహ్నం చూసుకున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు కలెక్టరేట్ ను బాంబులతో పేలుస్తామంటూ మెసేజ్ లో ఉండడంతో కంగుతిన్న పోలీసులు హుటాహుటినా డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు, సీఐ కనకయ్య బాంబు స్క్వాడ్ బృందంతో కలెక్టరేట్ కు చేరుకుని పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.
మెసేజ్ లో పెట్టిన మూడున్నర గంటల సమయం వరకు కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది టెన్షన్‌కు గురయ్యారు. సమయం దాటి పోవడంతో ఎలాంటి ఘటన చోటు చేసుకోకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం పోలీసులు మెయిల్ మెసేజ్‌పై దర్యాప్తు ప్రారంభించారు.
మెయిల్ చేసిన వ్యక్తి పేరు ముప్పాల లక్ష్మణరావు అని ఉండడం, దాని కింద అల్లాహ్ అక్బర్ అని ఉందని డీఎస్పీ మీడియాకు వివరించారు. ఇది ఫేక్ మెసేజ్ గా గుర్తించామని వివరించారు. మెయిల్ చేసిన వ్యక్తి ని గుర్తించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ పాటను ఆవిష్కరించిన పార్టీ అధినేత కేసీఆర్



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : బీఆర్ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. రచయిత, గాయకుడు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రచించి గానం చేసిన బండెనక బండి కట్టి %-% గులాబీల జెండ పట్టి బీఆర్ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత కేసీఆర్ గురువారం ఎర్రవెల్లి నివాసంలో ఆవిష్కరించారు. నాటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ ప్రస్థానాన్ని పేర్కొంటూ రజతోత్సవం సందర్భంగా పాటలు, కళారూపాల్ని రూపొందించాలని ఈ సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ రసమయికి సూచించారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వాయిదా చెల్లించడం లేదని.. గొర్రెలు జప్తు చేశారు..



సత్యమేవ జయతే - ఖమ్మం ఖమ్మం : ఖమ్మం జిల్లాలో డీసీసీబీ బ్యాంకు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. బ్యాంకులో తీసుకున్న అప్పు వాయిదాలు సరిగా చెల్లించడం లేదంటూ ఓ రైతుకు చెందిన గొర్రెలను జప్తు చేశారు. మూడు రోజుల కింద జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కూసుమంచి మండలం గోరీలపాడు తండాకు చెందిన బదావత్ లింగానాయక్.. మండల కేంద్రంలోని డీసీసీబీ బ్రాంచ్‌లో రూ.50 వేలు ముద్రా లోన్ తీసుకున్నారు. ఆ మొత్తానికి కొన్ని నెలలుగా వాయిదాలు చెల్లించడం లేదు. దీంతో అధికారులు నోటీసులు జారీ చేశారు.
వాటికీ స్పందన లేకపోవడంతో సోమవారం ఆయన ఇంటికి వెళ్లిన బ్యాంక్ మేనేజర్ స్రవంతి, సిబ్బంది అప్పు చెల్లించాలని కోరారు. లింగానాయక్ స్పందించకపోవడంతో ఇంట్లో ఉన్న రెండు గొర్రెలను జప్తు చేసి జీపులో బ్యాంకుకు తీసుకెళ్లారు. దీంతో బ్యాంకుకు వచ్చిన లింగానాయక్ రూ.10 వేలు చెల్లించి, మిగతా నగదు వాయిదాల్లో చెల్లిస్తానని తెలిపారు. ఈ నేపథ్యంలో బ్యాంకు మేనేజర్ ఆయన గొర్రెలను ఆటోలో తండాకు పంపించారు.

# హెచ్‌సీయూలో సంబురాలు.. సుప్రీంకోర్టు తీర్పుపై విద్యార్థుల హర్షం..



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో విద్యార్థులు సంబురాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలు విరమించుకోవాలని విద్యార్థులు సూచించారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుకునేందుకు పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారుకంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. భూముల్లో ప్రభుత్వ చర్యలన్నీ తక్షణం ఆపేయాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టు పరిశీలించింది. వార్తా కథనాలను జస్టిస్ గవాయ్ ముందు అమికస్ క్యూరీ మెన్షన్ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా చేర్చింది కోర్టు. హైకోర్టు రిజిస్ట్రార్ నివేదిక ఫొటోలు చూస్తే పరిస్థితి అర్థమవుతుందన్నారు. వందల యంత్రాలు మోహరించాల్సిన అవసరమేంటని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఇది చాలా తీవ్రమైన అంశం అని కోర్టు పేర్కొంది. 3 రోజుల్లో 100 ఎకరాల్లో చెట్లు కొట్టివేత చిన్న విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. చెట్ల కొట్టివేతకు అనుమతి తీసుకున్నారా..? అని కోర్టు ప్రశ్నించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఒక్క చెట్టు కూడా నరికివేయొద్దని కోర్టు ఆదేశించింది. అఫిడవిట్ దాఖలు చేయాలని సీఎస్‌ను కోర్టు ఆదేశించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఎలాంటి చర్యలు చేపట్టొద్దని కోర్టు ఆదేశించింది. ప్రభుత్వం మార్చి 15న వేసిన కమిటీ అధికారులూ జవాబు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఉల్లంఘనలు జరిగితే సీఎస్ వ్యక్తిగత బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

# సచివాలయం ముట్టడికి వామపక్ష విద్యార్థి సంఘాల యత్నం.. అడ్డుకున్న పోలీసులు



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం నిలిపివేయాలని, విద్యార్థులపై దాడులు, లాఠీచార్జిలు, అరెస్టులు ఆపాలని, ఉస్మానియా యూనివర్సిటీలో వీసీ ఇచ్చిన అప్రజాస్వామిక సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు కదం తొక్కాయి. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ సంఘాల నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా అమరవీరుల స్థూపం నుంచి సచివాలయం వైపునకు భారీ ర్యాలీగా బయలుదేరారు. దీంతో పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించగా, వారిని తోసుకుంటూ సచివాలయం ముట్టడికి యత్నించగా, పోలీసులు, విద్యార్థుల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. ఈ తోపులాటలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్ రెడ్డికి గాయాలయ్యాయి. అరెస్టు చేసిన విద్యార్థులను బేగంబజార్, కంచన్‌బాగ్, గోషామహల్, రాంగోపాల్‌పేట్ పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్, సహాయ కార్యదర్శులు ప్రశాంత్, అశోక్ రెడ్డి, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, మహేశ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్పొరేట్ వ్యవస్థలకు కొమ్ముకాస్తుందన్నారు. అందులో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను వారికి కట్టబెట్టే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కంచ గచ్చిబౌలిలో అర్ధరాత్రి బుల్డోజర్లతో చెట్లను నరికివేస్తోందని, ఫలితంగా ఎన్నో వన్యప్రాణులు మరణిస్తున్నాయన్నారు. జేసీబీలు, బుల్డోజర్లను అడ్డుకుంటున్న విద్యార్థులపై అమానుషంగా లాఠీ చార్జీలు చేస్తున్నారని, అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో వీసీ చర్యలు దారుణమని, విద్యార్థులకు చదువులు చెప్పే విశ్వవిద్యాలయాలను పోలీసుల చేత నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. తక్షణమే వీసీ జారీ చేసిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూలో ప్రభుత్వ దమనకాండ ఆపకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లెనిన్, తారాసింగ్, లిఖిత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు గ్యార నరేశ్, చైతన్య, పీడీఎస్‌యూ విజృంభన నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చపాటా మిర్చికి జీఐ ట్యాగ్.. మాజీ ఎమ్మెల్యే పెద్ది కృషికి దక్కిన ఫలితం



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రత్యేకంగా పండిస్తున్న చపాట మిర్చికి జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్ సర్టిఫికెట్ లభించింది. ఈ మేరకు తిమ్మంపేట ఎఫ్‌పీఓ పేరుపై సర్టిఫికెట్ ఇష్యూ చేసిన జీఐ రిజిస్ట్రీ.. కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీకి అందచేసింది. దీంతో నర్సంపేట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన కృషికి ఫలితం దక్కినట్లయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం మిర్చి రైతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నర్సంపేట ప్రాంతంలో పండుతున్న చపాట మిర్చికి అంతర్జాతీయ గుర్తింపు లభించడం గర్వించదగిన విషయమన్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో శాసనసభ్యుడిగా తాను చేసిన కృషికి నేడు గొప్ప ఫలితం దక్కడం ఆనందంగా ఉందన్నారు.దూర దృష్టితో రైతులను ఆర్థికంగా పరిపుష్టి చేయడానికి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన ఎఫ్‌పీవోలు నేడు సత్ఫలితాలను అందించడమే కాకుండా అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కూడా మన ప్రాంతానికి లభించడం గర్వకారణమని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలోని దుగ్గొండి మండలం తిమ్మంపేట ఎఫ్‌పీవో పేరు మీద చపాట మిర్చికి జీఐ సర్టిఫికెట్ లభించడానికి కృషి చేసిన నాటి వ్యవసాయ అధికారులకు, ఎఫ్‌పీవో సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో చపాట మిర్చికి మంచి ధర పలకడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ చేసుకునే సౌకర్యం కూడా లభిస్తుందని, కాబట్టి ఈ సదుపాయాన్ని ప్రతి అన్నదాత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# గస్తీ లేదు.. నిఘా కరువు ఈ నగరానికి ఏమైంది..!

**గస్తీ లేదు.. నిఘా కరువు ఈ నగరానికి ఏమైంది..!**

**- రోజుకు సగటున నాలుగైదు నేరాలు**

**- రోడ్లపైనే హత్యలు, మహిళలకు వేధింపులు**

**- గతమెంతో ఘనమంటున్న నగరవాసులు**



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : రోజుకో హత్య లేక ఎక్కడో ఒకచోట మహిళలకు వేధింపులు.. ఇవి చాలవన్నట్లు కిడ్నాప్‌లు.. అడపాదడపా దోపిడీలు, దొంగతనాలు.. ఈజీగా మారిన గన్‌ఫైరింగ్.. ఒకటేమిటి.. అన్ని నేరాలకు కేరాఫ్‌గా గ్రేట్ హైదరాబాద్ మారిపోయింది. 2023 నుంచి 2024కు క్రైమ్ రేట్ కొంతమేరకు పెరిగితే ఈ సంవత్సరం మొదటి మూడు నెలల్లోనే సుమారుగా 166కిపైగా హత్యలు, దొంగతనాలు వంటి ప్రధాన నేరాలు జరుగుతుంటే చిన్నాచితకా నేరాల లెక్క వీటికి రెట్టింపు సంఖ్యలో నమోదయ్యాయి.
ఇక మహిళలపై వేధింపుల ఘటనలు సుమారుగా 86 వరకు నమోదైనట్లు పోలీసులు చెప్పారు. అసలు కమిషనరేట్‌లో పోలీసింగ్ పట్టు తప్పుతోందా.. లేక నేరస్తుల్లో భయం తగ్గుతోందా.. అన్న ప్రశ్నలు సామాన్యుడిలో తలెత్తుతున్నాయి. మరోవైపు ఉన్నతాధికారుల పర్యవేక్షణాలోపం వల్ల స్టేషన్లలో పోలీసుల నుంచి బాధితులకు స్పందన రావడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల జరిగిన చాలా నేరాల్లో పాత నేరస్తులే మరోసారి నేరాలకు పాల్పడుతున్నారని, వారిపై సరైన నిఘా లేకపోవడం కూడా నేరాల పెరుగుదలకు కారణమని పోలీసులే చెప్పారు.

పోలీస్ గస్తీ కనిపించడంలేదు..!

పదేండ్ల పాటు రాష్ట్రంలో శాంతిభద్రతల స్థాపనే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పోలీసింగ్‌పై దృష్టిపెట్టింది. మహిళల రక్షణ కోసం షీటీమ్స్ ఏర్పాటు చేసింది. సీసీ కెమెరాలు లేని సమయంలో పోలీసు గస్తీ ముమ్మురంగా ఉండి నేరాల నియంత్రణ, శాంతిభద్రతల నిర్వహణ సుస్థిరంగా ఉండేదని నగరవాసులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం అప్పుడప్పుడు పోలీసుల గస్తీ కొన్నిచోట్ల కనిపించినా వారు పెద్దగా రోడ్డుపై ఏం జరుగుతుందో పట్టించుకునే పరిస్థితిలో లేరనే విమర్శలున్నాయి. తాజా పరిణామాలు చూస్తే పెరుగుతున్న క్రైమ్‌రేట్ ను బట్టి హైదరాబాద్ మరో బీహార్‌గా మారుతుందా అన్న అనుమానం తలెత్తుతోంది.

ఫీడ్‌బ్యాక్ సెంటర్లకు స్వస్తి..!

తెలంగాణ ఏర్పాటు తర్వాత పోలీసింగ్‌కు ఆనాటి ప్రభు త్వం చాలా ప్రాధాన్యతనిచ్చింది. ప్రతీ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన ఫీడ్‌బ్యాక్ సెంటర్లు ఫిర్యాదుదారుల నుంచి తీసుకునే ఫీడ్ బ్యాక్ కీలకమయ్యేది. గతంలో నేరాలు చేసిన వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారంటూ ఎప్పటికప్పుడు వారిపై నిఘా పెట్టే వ్యవస్థ కూడా సరిగా లేకపోవడం వల్ల ఇటీవల జరిగిన చాలా నేరాల్లో పాత నేరస్తులే మళ్లీ మళ్లీ నేరాలకు పాల్పడుతున్నట్లు ఉన్నతాధికారులు గుర్తించారు.

విజుబుల్ పోలీసింగ్‌తోనే నేరాలకు చెక్

విజిబుల్ పోలీసింగ్‌తోనే నేరాలు చాలా వరకు అరికట్ట వచ్చని పోలీస్ ఉన్నతాధికారులు సిబ్బందికి సూచనలు చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా కలకలం రేపిన జర్మనీ యువతిపై లైంగిక దాడి ఘటనతో శివారు ప్రాంతాల్లో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. కాగా, విదేశీ విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన యాకత్‌పురాకు చెందిన మహ్మద్ అబ్దుల్ అస్లాంపై గతంలోను కేసులున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. జర్మనీ విద్యార్థినికి నగరాన్ని చూపిస్తానంటూ నమ్మించి కారులో ఎక్కించుకొని వెళ్లి పహాడీషరీఫ్ ప్రాంతంలో అఘాయిత్యానికి పాల్పడిన కామంధుడిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. నిందితుడిని పోలీసులు బుధవారం కోర్టులో హాజరుపరిచారు.

# మెడికల్ సీటు పేరుతో మోసం.. ఒంటెద్దు




సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : మెడికల్ సీట్ ఇప్పిస్తానంటూ డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఓల్డ్ బోయినపల్లి ప్రాంతానికి చెందిన ఎస్వీ నాగిరెడ్డి అనే వ్యక్తి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తుంటారు. తన కుమార్తెకు మెడికల్ సీటు కోసం గతేడాది నుంచి ప్రయత్నిస్తున్న క్రమంలో బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2 లోని షాంగ్రిల్లా అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న ఒంటెద్దు చక్రధర్ రెడ్డి అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. తనకున్న పరిచయాలతో మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో, లేదా మరేదైనా కాలేజీలో మెడికల్ సీట్ ఇప్పిస్తానంటూ నమ్మబలికిన చక్రధర్ రెడ్డి రూ.20 లక్షలు వసూలు చేశాడు. అయితే నెలలు గడిచినా సీటు ఇప్పించకపోవడంతో తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలంటూ నాగిరెడ్డి కోరాడు. పలుమార్లు దాటవేసిన చక్రధర్ రెడ్డి కొన్ని నెలల క్రితం రూ.5 లక్షలు తిరిగి ఇచ్చాడు. అయితే మిగిలిన డబ్బులు ఇవ్వకుండా వేధించడంతో పాటు బెదిరింపులకు పాల్పడుతున్నాడంటూ బాధితుడు నాగిరెడ్డి గురువారం బంజారాహిల్స్ పోలీసులకి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు నిందితుడు చక్రధర్ రెడ్డి మీద చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బొట్టు పెట్టుకోవద్దు.. కంకణం కట్టుకోవద్దు.. డీఎంకే నేత ఏ రాజా వివాదాస్పద వ్యాఖ్యలు

సత్యమేవ జయతే - చెన్నై
చెన్నై : తిలకం పెట్టుకోవద్దు.. కంకణం కట్టుకోవద్దు అని పార్టీ కార్యకర్తలకు ఆదేశాలు ఇచ్చారు డీఎంకే నేత ఏ రాజా. ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ చేసిన ఆ వ్యాఖ్యలకు చెందిన వీడియో వైరల్ అవుతున్నది. ఏ రాజా వ్యాఖ్యలను బీజేపీ ఖండించింది. డీఎంకే పార్టీకి చెందిన సీనియర్ నేత ఏ రాజా .. వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పార్టీ కార్యకర్తలకు ఆయన ఇటీవల ఓ ఆదేశం జారీ చేశారు. కుంకుమ బొట్టు పెట్టుకోవద్దు అని, చేతికి కంకణం కట్టుకోవద్దు అని పార్టీ కార్యకర్తలను కోరారు. పార్టీ ధోతీ కట్టుకున్న సమయంలో.. బొట్టు, కంకణం ధరించవద్దు అన్నారు. ఒకవేళ అలా గెటప్‌లో ఉంటే, అన్నాడీఎంకే తరహాలో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. రెండు రోజుల క్రితం నీలగిరి జిల్లాలో జరిగిన పార్టీ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతున్నది.
దేవుడి నమ్మకాలకు తానేమీ వ్యతిరేకం కాదు అని, పేద ప్రజల చిరునవ్వులోనే దేవుడు ఉన్నాడని తమ పార్టీ వ్యవస్థాపకుడు సీఎన్ అన్నాదురై పేర్కొన్న విషయాన్ని మరిచిపోలేమని, కానీ కుంకుమ బొట్టు పెట్టుకుని, కంకణం కట్టుకుంటే ఆర్ఎస్ఎస్ సభ్యుల్లా



ఉంటామని, సంఘీ కార్యకర్తలతో తేడాను గుర్తించడం కష్టంగా ఉంటుందని డీఎంకే నేత ఏ రాజా పేర్కొన్నారు. కనీసం స్టూడెంట్ వింగ్‌కు చెందిన కార్యకర్తలు బొట్టు పెట్టుకోవద్దు అని తెలిపారు. కానీ తానేమీ దేవుడిని ఆరాధించవద్దు అని చెప్పడం లేదన్నారు. ఒకవేళ పేరెంట్స్ విభూతి పెడితే దాన్ని అంగీకరించాలన్నారు. నుదిటిపై పెద్దలు విభూతి పెట్టే సాంప్రదాయాన్ని తమిళులు దీవెనగా భావిస్తుంటారు.
డీఎంకే పార్టీతో అనుసంధానమైన ధోతిని ధరించిన సమయంలో మాత్రం కుంకుమ పెట్టుకోవద్దు అని రాజా స్పష్టం చేశారు. ఎటువంటి ఐడియాలజీ లేని రాజకీయ పార్టీ నాశనం అవుతుందని, దానికి ఉదాహరణ అన్నాడీఎంకే అని తెలిపారు. రాజా చేసిన వ్యాఖ్యలపై తమిళనాడు దేవాదాయ శాఖ మంత్రి పీకే శేఖర్ బాబు స్పందించారు. రాజా చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతం అని, పార్టీ నేత ఎంకే స్టాలిన్ ఆ వ్యాఖ్యలు చేయలేదన్నారు. గతంలోనూ ఏ రాజా వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మాన్ని హెచ్ఐవీ, ఎయిడ్స్‌తో పోల్చారు.
మత విశ్వాసాలను కించపరచడం ఆపేయాలని డీఎంకే రాజాను తమిళనాడు బీజేపీ పార్టీ కోరింది. హిందూ మతాన్ని రాజా చిన్నచూపు చూస్తున్నట్లు ఆరోపించింది. తిలకం పెట్టుకోవద్దు అని విద్యార్థి సంఘానికి సూచించడం సరికాదు అని బీజేపీ తెలిపింది. మతసామరస్యం గురించి మాట్లాడే డీఎంకే పార్టీ హిందువుల మనోభావాలను ఎందుకు దెబ్బతీస్తుందని బీజేపీ ప్రశ్నించింది.
%ళ7:56ూవీ, 4/3/2025ఠ% ం91 91213 73951: ఎండ్

## కుటుంబ కలహాలు.. తల్లీకూతురు అదృశ్యం

సత్యమేవ జయతే - శంషాబాద్
శంషాబాద్ : కుటుంబ కలహాలతో తల్లీకూతురు అదృశ్యమైన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాలమాకుల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన మేకలబండతండాకు చెందిన కోడవాత్ మున్ని కూతురు సరిత, అల్లుడు నరేష్‌లు సంసారం విషయంలో గొడవలు పడుతున్నారు.
అయితే ఈ నెల ఒకటో తేదిన రాత్రి 9.30 గంటల సమయంలో సరిత(27) ఆమె కూతురు శ్రీవర్షిత(3)ను తీసుకొని ఇంట్లో ఎవ్వరికి చెప్పకుండా బయటికి వెల్లింది. మళ్లీ ఆమె తిరిగి రాలేదు. ఈ క్రమంలో భర్త నరేష్‌కు ఇంట్లో లేఖ లభిచింది. నేను ఇంట్లో నుంచి వెళ్లిపోతున్న%ొ% చనిపోతాను అని లేఖలో రాసి ఉంది. దీంతో పాటు ఫోన్‌లో నేను చనిపోతాను అంటు వాయిస్ రికార్డు చేసింది. ఫోన్ ఇంట్లోనే పెట్టి వెళ్లిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికిన ఫలితంలేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## భార్య ప్రైవేట్ ఫొటోలతో బ్లాక్‌మెయిల్.. ఫ్రెండ్‌ను చంపి ముక్కలుగా నరికిన వ్యక్తి

సత్యమేవ జయతే - అహ్మదాబాద్
అహ్మదాబాద్: భార్య ప్రైవేట్ షోటోలతో బ్లాక్‌మెయిల్ చేసిన ఫ్రెండ్‌ను ఒక వ్యక్తి దారుణంగా హత్య చేశాడు. మృతదేహాన్ని తొమ్మిది ముక్కలుగా నరికి పలు ప్రాంతాల్లో పడేశాడు. వ్యక్తి మిస్సింగ్ కేసుపై దర్యాప్తు చేసిన పోలీసులు చివరకు నిందితుడ్ని అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని బరూచ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌కు చెందిన సచిన్ చౌహాన్ తన భార్య, నాలుగేళ్ల కొడుకుతో కలిసి బరూచ్‌లోని దహేజ్‌లో పనిచేస్తున్నాడు. బిజ్నోర్‌కు చెందిన స్నేహితుడు శైలేంద్ర చౌహాన్ కూడా భరూచ్‌లో నివసిస్తున్నాడు. స్నేహితులిద్దరూ బరూచ్‌లో ఒంటరిగా ఉండగా వారి కుటుంబాలు హెూలీ వేడుక కోసం సొంతూరుకు వెళ్లాయి. అనంతరం సచిన్ కనిపించకుండా పోవడంతో మార్చి 28న అతడి కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాగా, మార్చి 29న బరూచ్‌లోని డ్రెయిన్‌లో ఒక వ్యక్తి తెగిన తలను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. తర్వాత మూడు రోజుల్లో పలు ప్రాంతాల్లో మానవ శరీర భాగాలు లభించాయి. చేతిపై టాటూ ఆధారంగా మృతుడ్ని సచిన్‌గా పోలీసులు గుర్తించారు. దీంతో హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మరోవైపు మృతుడు సచిన్ చివరగా స్నేహితుడు శైలేంద్రతో కనిపించినట్లు పోలీసులు తెలుసుకున్నారు. పరారీలో ఉన్న అతడ్ని అనుమానించారు. చివరకు నాలుగు రోజుల తర్వాత ఉత్తరప్రదేశ్‌లో అరెస్ట్ చేశారు. శైలేంద్రను పోలీసులు ప్రశ్నించగా అసలు విషయం చెప్పాడు. స్నేహితుడైన సచిన్ తన భార్య ప్రైవేట్ ఫొటోలు సేకరించాడని తెలిపాడు. వాటితో తనను బ్లాక్‌మెయిల్ చేసి డబ్బు డిమాండ్ చేసినట్లు ఆరోపించాడు.
ఈ నేపథ్యంలో మార్చి 24న రాత్రి వేళ మద్యం తాగిన తమ మధ్య ఈ విషయంపై వాగ్వాదం జరిగిందని పోలీసులకు శైలేంద్ర తెలిపాడు. దీంతో సచిన్‌ను హత్య చేసినట్లు చెప్పాడు. మూడు రోజుల పాటు మృతదేహాన్ని తన ఇంట్లో ఉంచినట్లు తెలిపాడు. ఆ తర్వాత తొమ్మిది భాగాలుగా నరికి పలు చోట్ల పడేసినట్లు పోలీసులకు వివరించాడు.
కాగా, సచిన్‌ను హత్య చేసిన తర్వాత దొరక్కుండా ఉండేందుకు శైలేంద్ర చాలా జాగ్రత్తగా వ్యవహరించాడని పోలీస్ అధికారి తెలిపారు. మహిళ మాదిరిగా గౌను వేసుకుని స్కూటీపై వెళ్లి మృతదేహం భాగాలను పడేశాడని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్, ఆ తర్వాత ఢిల్లీకి శైలేంద్ర వెళ్లాడని పోలీస్ అధికారి తెలిపారు. సచిన్ ఫోన్ నుంచి అతడి కుటుంబానికి మెసేజ్‌లు పంపి బతికే ఉన్నట్లుగా నమ్మించేందుకు ప్రయత్నించాడని చెప్పారు. సచిన్ ఏటీఎం కార్డు, పిన్‌ను రైలులో వదిలేశాడని,






ఎవరైనా దానిని వినియోగిస్తే పోలీసులను తప్పుదారి పట్టించవచ్చని అతడు భావించినట్లు వెల్లడించారు. ఈ కేసుపై మరింతగా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



వికారాబాద్ మున్సిపల్ లోని 7వ వార్డు గుడుపల్లి గ్రామంలో చౌక ధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ యువ నాయకులు బంధయ్య.. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..చౌక ధరల దుకాణ ద్వారా సన్న బియ్యం ఇవ్వడం..సంతోష కరం అన్ని అన్నారు పేదవాడి కడుపు నిండా తినే ఈ సన్నబియ్యం అని తెలిపారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ రెడ్డి, కాజాపాష్, జమీర్, నర్సింహా రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన.. పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో గురువారం మధ్యాహ్నం వాన దంచికొట్టింది. సుమారు అర గంటకు పైగా కుండపోత వర్షం కురిసింది. ఈ భారీ వర్షానికి వరద పోటెత్తింది. నగరంలోని లోతట్టు ప్రాంతాలతో పాటు రోడ్లన్నీ జలమయం అయ్యాయి. దీంతో పలు చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్లపై నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖైరతాబాద్ ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు నిలిచిపోయింది. దీంతో ఖైరతాబాద్ %-% పంజాగుట్ట మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఖైరతాబాద్ నుంచి పంజాగుట్ట వైపు వెళ్లే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు తాజ్ కృష్ణా వైపు వాహనాలను మళ్లిస్తున్నారు. ఖైరతాబాద్‌లో మెర్క్యూరి హెూటల్ వద్ద కారుపై ఓ చెట్టు కూలింది. ఈ ప్రమాదం నుంచి ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు.

## ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తే.

.




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానంపై వేటు పడాలని నియోజకవర్గ కాంగ్రెస్ అసమ్మతి నేతలు వెయ్యి కండ్లతో ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది. ఖైరతాబాద్‌లో అసెంబ్లీ ఉప ఎన్నిక అనివార్యమైతే 30 ఏండ్లుగా నిరంతారయంగా కాంగ్రెస్‌లో ఉన్న రాజు యాదవ్‌కు టికెట్ కేటాయించాలంటూ ఇటీవల కేబీఆర్ పార్కు వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల పేరుతో ఓ భారీ ఫ్లెక్సీ వెలియడంతో ఆ పార్టీ వర్గాల్లో కలకలం రేపింది. తాజాగా మళ్లీ అదే ఫ్లెక్సీ ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ వద్ద బుధవారం వెలిసింది. కాంగ్రెస్ అధిష్టానం వర్గంతో పాటు ముఖ్య నాయకులు, మాజీ కార్పొరేటర్ రాజు యాదవ్ ఫొటోలతో ఉన్న ఫ్లెక్సీని చూస్తే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి ఏ మేరకు ఉందో స్పష్టమవుతున్నది. ఇప్పటికే నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. పారిశుధ్యం లోపించింది.
తరచూ శాంతిభద్రతల సమస్యలు ఏర్పడుతున్నాయి. ఇప్పటికే స్థానిక కార్పొరేటర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కావడంతో డివిజన్‌ను గాలికి వదిలేయగా, కనీసం నియోజకవర్గంలో ఉన్న సమస్యలు పట్టించుకునేందుకు ఎమ్మెల్యే కూడా అందుబాటులో లేరని ప్రజలు వాపోతున్నారు. ఏడాది కాలంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ ఎన్ని సార్లు నియోజకవర్గంలో పర్యటించారో వేళ్లపై లెక్కపెట్టి చెప్పవచ్చని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ పై వేటు పడాలని సొంత పార్టీ వారే బలంగా కోరుకోవడం విశేషం.

## చెన్నైలో కార్ల్ మార్క్స్ విగ్రహం: సీఎం స్టాలిన్



సత్యమేవ జయతే - చెన్నై
చెన్నై : జర్మన్ తత్వవేత్త, సోషలిస్టు నేత కార్ల్ మార్క్స్ విగ్రహాన్ని చెన్నైలో ప్రతిష్టించనున్నట్లు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తెలిపారు. ఇవాళ రాష్ట్ర అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. కార్ల్ మార్క్స్ కాలంలోనే లేబర్ ఉద్యమం ఓ శతాబ్దం పాటు సాగింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సభ్యుడు పీకే మూకియా థీవర్ స్మారక భవనాన్ని మధురై జిల్లాలో నిర్మించనున్నట్లు సీఎం స్టాలిన్ చెప్పారు. అసెంబ్లీలో రూల్ 110 కింద సుమోటో ప్రకటన చేశారు. ప్రపంచ నేత కార్ల్ మార్క్స్‌కు ద్రవిడ మోడల్ ప్రభుత్వం నివాళి అర్పించనున్నట్లు తెలిపారు. మార్క్స్ ఓ విజనరీ నేత అని, ఉద్యమకారుడని, కమ్యూనిజం ఫిలాసఫీని రూపొందించారని, ప్రపంచ కార్మికులను ఏకం చేశారని ఆయన అన్నారు.

# వికారాబాద్ మున్సిపల్ పరిది గిరిగేట్ పల్లి సన్న బీయ్యం ప్రారంభించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సామ రాంచంద్ర రెడ్డి







సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...వికారాబాద్ మున్సిపల్ పరిది లో గిరిగెట్ పల్లి లో సన్న బీయ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం ఇస్తుందని వారు అన్నారు ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తగాడి నర్సిములు బజార్ శ్రీనివాస్ పి శేఖర్ పి పాండు జనార్ధన్ దండు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

# భూస్వాములు, దొరల అరాచకాల నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు విరోచితమైన పోరాటం చేసిన వీరుడు దొడ్డి కొమురయ్య జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దొడ్డి కొమరయ్య జయంతిని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్, డిబిసిడిఓ ఉపేందర్, డీఎస్సీడిఓ మల్లేశం, డిటిడబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి లతో కలిసి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్ జ్యోతి ప్రజ్వలన గావించి దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... దొడ్డి కొమరయ్య సాధారణ గొర్రెల పెంపకం దారుల కుటుంబంలో జన్మించినప్పటికీ దొరల, భూస్వాముల అరాచకాలను తట్టుకోలేక యువతి, యువకులను ఏకం చేసి వారి ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. వెట్టిచాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టుకొని విసునూరు దొరల ఆగడాలను అరికట్టించడంలో ముందు వరసలో ఉండి పోరాటం చేసిన వీరుడు దొడ్డి కొమరయ్య అని తెలిపారు.

# జిబ్లీ ఫొటోను ఎలా చేయాలో నేర్చుకోవాలి: ఆనంద్ మహీంద్రా



సత్యమేవ జయతే - సాంకేతిక పరిజ్ఞానం

సాంకేతికంగా ఏదైనా కొత్తది వచ్చిందంటే చాలు నెటిజన్లు దాన్ని అంత ఈజీగా వదలరు కద.. మొన్నటి వరకూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఫొటోలను సృష్టించి వైరల్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు జిబ్లీ వంతు వచ్చింది. ప్రస్తుతం ఏ సోషల్ మీడియా ఖాతా ఓపెన్ చేసినా జిబ్లీ స్టైల్ ఇమేజ్‌లే దర్శనమిస్తున్నాయి.

చాట్‌జీపీటీలో ఇటీవలే అందుబాటులోకి తీసుకొచ్చిన ఇమేజ్ జెనరేటర్ 'జీబ్లీ' స్టూడియో. దీనికి ప్రపంచవ్యాప్తంగా అనూహ్యమైన ఆదరణ లభిస్తున్నది. దీంతో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ఎక్స్.. ఇలా దేంట్లో చూసినా జిబ్లీ ఫొటోలే కనిపిస్తున్నాయి. యూజర్లు తమ కుటుంబ సభ్యులు, మిత్రులు, ఇతరుల ఏఐ జనరేటెడ్ చిత్రాలతో సామాజిక మాధ్యమాలను నింపేస్తున్నారు. తాజాగా ఓ నెటిజన్ ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా ఫొటోను జిబ్లీ స్టైల్‌లో సృష్టించి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అందులో మహీందా ఓ బైక్‌పై వెళ్తున్నట్లు సృష్టించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఈ పోస్ట్‌పై ఆనంద్ మహీంద్రా స్పందించారు. ఆ ఫొటోను షేర్ చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఇది ఎలా చేయాలో చేర్చుకోవాలి అంటూ ఫొటోకు క్యాప్షన్ రాసుకొచ్చారు. ఆ ఫొటోపై మీరూ ఓ లుక్కేయండి.

ఎడారి వేడి గాలిని సూచించే లిబియన్ అరబిక్ పదం నుంచి జిబ్లీ అనే పదం వచ్చింది. జపనీస్ యానిమేషన్ స్టూడియో జిబ్లీని 1985లో హయావో మియాజకి, ఇసావో టకహట, తోషియో సుజుకి స్థాపించారు. చేతితో గీచే యానిమేషన్, సంక్లిష్టమైన బ్యాక్‌గ్రౌండ్స్, భావోద్వేగపూరితమైన కథనాలకు ఈ స్టూడియో ప్రసిద్ధి పొందింది. ఈ యానిమేషన్ చిత్రాలకు ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఫాలోయింగ్ ఉంది. ఈ ఫీచర్ వల్ల యూజర్లు తమ సృజనాత్మకతతో సృష్టించే కంటెంట్ ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాలను ముంచెత్తుతున్నది.

ఇక దీని ట్రెండ్ విపరీతంగా కొనసాగుతుండటంతో ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్.. నెటిజన్లకు కీలక విజ్ఞప్తి చేశారు. దయచేసి దీని వాడకాన్ని తగ్గించుకోవాలని నెటిజన్లను ఆయన కోరారు. యూజర్లు అత్యధికంగా జిబ్లీని వాడుతుండటంతో తమ కంపెనీ వనరులు ప్రభావితమవుతున్నాయని చెప్పారు. జీపీయూలు కరిగిపోతున్నాయన్నారు. ఈ ఫీచర్‌కు తాత్కాలికంగా స్పీడ్ లిమిట్స్ పెడుతున్నట్లు తెలిపారు. 'జిబ్లీ వినియోగం చాలా ఎక్కువగా ఉంది. ఈ విషయంలో యూజర్లు కాస్త కూల్‌గా ఉంటే బాగుంటుంది. మా సిబ్బందికి నిద్ర కూడా అవసరం కదా!' అని ఆయన అన్నారు.

# మీ గుండె ఎల్లకాలం సురక్షితంగా ఉండాలంటే.. ఈ ఆహారాలను తినాలి..!



సత్యమేవ జయతే - హెల్త్ టిప్స్

మన శరీరంలో అన్ని అవయవాలు ఆరోగ్యంగా ఉండాలంటే మనం ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. రోజూ వ్యాయామం చేయడంతోపాటు వేళకు నిద్రించడం, తగినన్ని నీళ్లను తాగడం కూడా చేయాలి. అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే చాలా మంది రోజూ ఎంత వ్యాయామం చేసినా, వేళకు నిద్రించినా కూడా ఆహారం విషయంలో పొరపాట్లు చేస్తుంటారు. సరైన ఆహారాన్ని తీసుకోరు. ఇది అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ముఖ్యంగా సరైన ఆహారాన్ని తినకపోతే శరీరంలో కొలెస్ట్రాల్ చేరుతుంది. ఇది వచ్చినట్లు కూడా తెలియదు. పైకి ఆరోగ్యంగానే కనిపిస్తారు. కానీ కొలెస్ట్రాల్ చాప కింద నీరులా ఎక్కువవుతుంది. ఇది చివరకు గుండె పోటును కలగజేస్తుంది. అయితే ఇలా జరగకుండా ఉండాలంటే మనం తినే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి.

వెల్లుల్లి..

రోజువారి ఆహారంలో వెల్లుల్లిని తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రోజూ ఉదయం పరగడుపునే 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను దంచి తినాలి. వెల్లుల్లి ఘాటు ఎక్కువగా ఉంటుంది అనుకుంటే కాస్త తేనె కలిపి తినవచ్చు. వెల్లుల్లిని రోజూ తినడం వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ముఖ్యంగా కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీని వల్ల గుండె పోటు రాకుండా నివారించవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోజూ రాత్రి పూట భోజనం చేసిన అనంతరం ఒక లవంగాన్ని నోట్లో వేసుకుని నమిలి తినాలి. లవంగంలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రానీయకుండా చూస్తాయి.

వాల్ నట్స్..

గుండె ఆరోగ్యానికి వాల్ నట్స్ ఎంతో దోహదం చేస్తాయి. గుప్పెడు వాల్ నట్స్‌ను రాత్రి పూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినాలి. ఇలా రోజూ వాల్ నట్స్‌ను తింటే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. వాల్ నట్స్ వల్ల మెదడు యాక్టివ్‌గా కూడా మారుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా, ఆరోగ్యంగా ఉంటుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో దానిమ్మ పండ్లు ఉపయోగపడతాయి. ఇవి రక్త నాళాల్లో ఉండే అడ్డంకులను తొలగించి రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో రక్త ప్రసరణ మెరుగు పడుతుంది. హార్ట్ బ్లాక్స్ ఏర్పడవు. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.

పచ్చి ఉల్లిపాయలు..

ఆలివ్ నూనె ఖరీదు ఎక్కువగా ఉంటుంది. కానీ ఇది గుండెకు ఎంతో మేలు చేస్తుంది. ఆలివ్ నూనెలో మన ఆరోగ్యానికి మేలు చేసే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెను సంరక్షిస్తాయి. గుండె పోటు రానీయకుండా చూస్తాయి. తరచూ ఆలివ్ ఆయిల్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే మంచిది. అలాగే రోజూ ఆహారంలో పచ్చి ఉల్లిపాయలను తినాలి. ఇవి కూడా కొలెస్ట్రాల్‌ను నియంత్రించేందుకు ఎంతో ఉపయోగపడతాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా తరచూ ఓట్స్‌ను తినాలి. వీటి వల్ల గుండె సురక్షితంగా ఉంటుంది. అలాగే ఏ సీజన్‌లో లభించే పండ్లను ఆ సీజన్ లో తింటుండాలి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా గుండె ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. ఈ విధంగా మీ ఆహారంలో పలు చిన్న చిన్న మార్పులు చేసుకుంటే మీ గుండె ఎల్లకాలం సురక్షితంగా ఉంటుంది.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు

## ప్రవీణ్ పగడాల మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలి

## ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా పాటించండి

## కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



టి స్కైలాబ్ బాబు సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.

గురువారం తాండూరు మంతటి పాండయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన కేవీపీఎస్ వికారాబాద్ జిల్లా స్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు రాయల నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగింది

ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ

నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హొటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు

కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు..సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని పాస్టర్ కోర్టు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను రేవంత్ రెడ్డి సర్కార్ ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి లాగా వేలం వేస్తుందన్నారు ఆ భూముల రక్షణ కోసం పోరాడుతున్న విద్యార్థులను పోలీసుల అక్రమ అరెస్టులు తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తున్నారని దీనిని కేవీపీఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు

కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు మహిపాల్ మాట్లాడుతూ

జిల్లాలో కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు.జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు సహకరించాలన్నారు

కుల వివక్ష అంటరానితనం నేటికీ కొనసాగుతుండటం మన దేశం యొక్క హీనస్థితికి అద్దంపడుతుందన్నారు యువతరం ఇలాంటి సామాజిక రుగ్మతులను పారద్రోలటానికి సంసిద్ధం కావాలన్నారు కులదురహంకార హత్యలకు భావితరం బలవుతుందని చెప్పారు .

ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేష్ లాలయ్య శివకుమార్ శేఖర్ రమేష్ వేణుగోపాల్, ఉలెందర్ యాదగిరి చంద్రయ్య రమేష్ నర్సమ్మ బందెప్ప నర్సప్ప చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# వంటల్లో వాడే వెనిగర్.. దీంతో కలిగే ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..




సత్యమేవ జయతే - హెల్త్ టిప్స్

వెనిగర్.. వంటల్లో ఉపయోగించే దీని గురించి మీరు ఎక్కువగా వినే ఉంటారు. వెనిగర్‌ను ఒక ఆమ్ల ద్రావకంగా చెప్పవచ్చు. ఇథనాల్‌ని ఫర్మెంటేషన్ చేసి దీన్ని తయారు చేస్తారు. ఇందులో ఎసిటిక్ యాసిడ్ లేదా ఇథనోయిక్ యాసిడ్ ఉంటుంది. వెనిగర్ పీహెచ్ విలువ 2.4 నుంచి 3.4 మధ్య ఉంటుంది. కనుక దీన్ని దృఢమైన ఆమ్లంగా చెప్పవచ్చు. టేబుల్ వెనిగర్‌లో 4 నుంచి 8 శాతం, పికిల్ వెనిగర్‌లో 18 శాతం వరకు ఎసిటిక్ యాసిడ్ ఉంటుంది. విదేశీయులు ఊరగాయలను వెనిగర్‌తో తయారు చేస్తారు. వెనిగర్‌లో అసిటిక్ యాసిడ్‌తోపాటు టార్టారిక్ యాసిడ్, సిట్రిక్ యాసిడ్ ఉంటాయి. 100 గ్రాముల వెనిగర్ 18 క్యాలరీల శక్తిని అందిస్తుంది. వెనిగర్‌లోనూ చాలా రకాలు ఉంటాయి. అయితే సాధారణ వెనిగర్‌ను ఎక్కువ శాతం మంది ఉపయోగిస్తారు. ఇందులో ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

బరువు తగ్గవచ్చు..

వెనిగర్‌ను రాయడం వల్ల ఎండ కారణంగా కందిపోయిన చర్మం తిరిగి సాధారణ రూపాన్ని పొందుతుంది. వేడి, మంట, దురద తగ్గిపోతాయి. చల్లదనం కోసం వెనిగర్ ను ఉపయోగిస్తారు. గాయాలు లేదా పుండ్లకు కూడా దీన్ని వాడుతారు. దీంతో అవి త్వరగా మానుతాయి. వెనిగర్‌ను తరచూ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్‌తోపాటు ట్రై గ్లిజరైడ్స్ తగ్గుతాయి. బీపీని తగ్గించే గుణం వెనిగర్‌కు ఉంది. రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తుంది. రోజూ ఆహారంతో కొద్దిగా వెనిగర్‌ను సేవిస్తుంటే డయాబెటిస్ రోగుల్లో షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. వెనిగర్‌ను తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో అధికంగా ఆహారం తీసుకోకుండా జాగ్రత్త పడవచ్చు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

క్యాన్సర్ కణాలను నాశనం చేసేందుకు..

పొట్టలో నులి పురుగుల సమస్య ఉన్నవారు వెనిగర్ ను తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. చర్మ ఇన్‌ఫెక్షన్లను తగ్గించేందుకు కూడా వెనిగర్ పనిచేస్తుంది. ఇన్‌ఫెక్షన్లపై వెనిగర్‌ను రాస్తుంటే త్వరగా నయమవుతాయి. వెనిగర్‌ను తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకోవచ్చు. ముఖ్యంగా స్త్రీలలో గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. వెనిగర్ ఆమ్లత్వాన్ని కలిగి ఉండే మాట వాస్తవమే అయినప్పటికీ కడుపు ఉబ్బరాన్ని ఇది తగ్గిస్తుంది. కాస్త మోతాదులో సేవిస్తే గ్యాస్ నుంచి ఉపశమనం పొందవచ్చు. వెనిగర్‌లో కొవ్వును కరిగించే గుణాలు ఉంటాయి. తరచూ దీన్ని ఆహారంలో భాగం చేసుకుంటే శరీరంలోని కొవ్వు కరిగిపోతుందని జపాన్‌కు చెందిన సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది.

రక్తపోటు, షుగర్ అదుపులో..

వెనిగర్‌లో ఉండే అసిటిక్ యాసిడ్ రక్తపోటు, షుగర్‌ను తగ్గిస్తుంది. పురాతన కాలంలో కొందరు వెనిగర్‌ను ఔషధంగా ఉపయోగించేవారని చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఇలా వెనిగర్‌ను వాడడం వల్ల అనేక ఉపయోగాలు ఉంటాయి. అయితే వెనిగర్ లేనివారు అందుకు బదులుగా నిమ్మరసం కూడా వాడవచ్చు. ఇందులోనూ వెనిగర్‌ను పోలిన గుణాలు ఉంటాయి. మీరు తినే ఆహారాలపై కాస్త వెనిగర్ లేదా నిమ్మరసం చల్లి తింటే ఆహార పదార్థాల రుచి పెరగడమే కాదు, ఔషధ విలువలు కూడా మెరుగు పడతాయి. దీంతో ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. అయితే అసిడిటీ, అల్సర్ వంటి సమస్యలు ఉన్నవారు వెనిగర్‌ను ఉపయోగించకూడదు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

సత్యమేవ జయతే



## ఎడిటోరియల్

### పలుచనైపోతున్న పాత్రికేయం

ఏది పాత్రికేయం, ఎవరు అసలు సిసలు పాత్రికేయులు%ూ% ఈ ప్రశ్నలు తెలంగాణ ముఖ్యమంత్రిని మాత్రమే కాదు, ఎందరో పాత్రికేయులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. 1984 నుంచి రెండు దశాబ్దాల కాలంలో పత్రికా రంగం ఎన్నో విప్లవాత్మక మార్పులను చవిచూసింది. హ్యాండ్ కంపోజింగ్ దశనుంచి ఫోటో కంపోజింగ్ వరకూ ఎదిగింది. అప్పటి వరకూ కలం పట్టి మరీ ఏజెన్సీ కాపీలను తర్జుమా చేస్తూ వచ్చిన ఉపసంపాదకులు ఆ తరువాతి కాలంలో (కంప్యూటరైజేషన్ పుణ్యమా అంటూ) దశకంఠుడి తలల్లా పది రకాల బాధ్యతల్ని మోయాల్సి వచ్చింది. 2000 దశకం నాటికే జర్నలిజంలో విలువల పతనంతో నాలుగో స్తంభం బీటలు వారడం ప్రారంభమైంది. రాజకీయం వచ్చి పాత్రికేయాన్ని కబ్జా చేయటంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. యాజమాన్యం బాణీకి అనుగుణంగా దరువు వేసే కళాకారులుగా పాత్రికేయులు దిగజారిపోవాల్సి వచ్చింది. పాత్రికేయులు, పత్రికా స్వేచ్ఛ అన్నపదాలు రాజకీయ నాయకులు, వారి కొమ్ముకాసే వ్యక్తుల యాజమాన్యంలోని పత్రికలు, ప్రసార మాధ్యమాల సొత్తుగా పరిణామం చెందాయి. జర్నలిస్టుల హక్కుల కోసం అప్పటి వరకూ పోరాడుతూ వచ్చిన సంఘాలు సైతం నిస్సహాయ స్థితిలో పడిపోయాయి. మన వ్యవస్థలో ఓ డాక్టర్, ఓ టీచర్, ఓ సైనికుడు, ఓ పోలీసు, ఓ సాఫ్ట్ వేర్ నిపుణుడు కావాలంటే తగిన అర్హతలతో పలు రకాల పరీక్షలను అధిగమించి తీరాలి. అదే ఓ రాజకీయ నాయకుడో, జర్నలిస్టో కావాలంటే ప్రస్తుత కాలంలో గోరంత ప్రతిభ, కొండంత అదృష్టం మినహా ఏ విధమైన అర్హతలతో పనే లేకుండాపోయింది. ఎలక్ట్రానిక్ మీడియా ఆగమనంతో అది పరాకాష్ఠకు చేరింది. ముందొచ్చిన చెవుల కన్న వెనకొచ్చిన కొమ్ములువాడి అన్నట్లుగా తయారయింది.

ఆ తర్వాతి కాలంలో తగిన అర్హతలు, సామర్థ్యం లేకున్నా కుప్పలు తెప్పలుగా జర్నలిస్టులు పుట్టుకువచ్చారు. ప్రపంచీకరణ, మీడియా విప్లవంతో చేతిలో సెల్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ జర్నలిస్టుగా మారిపోయారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో సెల్ ఫోన్లు ఉన్న ఇంటికో జర్నలిస్టు ఉన్నారన్నా అది ఏ మాత్రం అతిశయోక్తి కాదు. జర్నలిజం గురించి, విలువల గురించి కనీస అవగాహనలేని వారికి స్వీయ నియంత్రణ, లక్ష్మణ రేఖలు గురించి తెలుస్తాయనుకోడం అత్యాశే అవుతుంది. యజమానులకు, యాజమాన్యాలకు, రాజకీయ వర్గాలకు నచ్చినవారే పాత్రికేయులు కావడం గత రెండు దశాబ్దాల కాలంలో చోటు చేసుకొన్న విషాదం. దేశంలోనే అత్యధికంగా 24 వేల మంది (ప్రభుత్వ గుర్తింపు పొందిన) జర్నలిస్టులు మన రాష్ట్రంలో ఉన్నారంటే ముక్కుమీద వేలేసుకోక తప్పదు.

అసలు సిసలు జర్నలిస్టులు తెర వెనుక చాలీచాలని జీతాలు, అవమానాలతో ఉక్కిరిబిక్కిరవుతుంటే కొందరు కొసరు, ప్రాపకపు జర్నలిస్టులు మాత్రం తెరముందు తమ అజ్ఞానం ప్రదర్శిస్తూ పాత్రికేయ విలువల్ని ఆరునిలువుల లోతున పాతిపెడుతున్నారు. పాత్రికేయ వృత్తినే నవ్వులాట స్థాయికి దిగజార్చిన సంఘటనలు కోకొల్లలు. ప్రస్తుత జర్నలిజంలో విలువలను పరిరక్షించాలంటే జర్నలిస్టు అన్నపదానికి స్పష్టమైన అర్హత, ఖచ్చితమైన నిర్వచనాన్ని ఇవ్వాల్సిన గురుతర బాధ్యత పాత్రికేయ పెద్దలపైన ఉంది. అసలు సిసలు జర్నలిస్టులను గుర్తించే సమయంలో ప్రభుత్వ వ్యవస్థలు రాజీలేని ధోరణిలో వ్యవహరించాల్సిన పరిస్థితి అనివార్యంగా కనిపిస్తోంది. జర్నలిజం పేరుతో దందాలు చేసేవారిని, నకిలీ జర్నలిస్టులను కటకటాల వెనుకకు పంపే పరిస్థితి రావాలి. జర్నలిస్టులు కానివారి చేతిలో అక్రిడిటేషన్ కార్డు ఉంటే మంజూరు చేసినవారిపైన, పొందినవారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేసే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఆదర్శవంతమైన పాత్రికేయులు రావాలంటే ఆదర్శవంతమైన వ్యక్తులు, యజమానుల చేతిలో మీడియా సంస్థలు, వ్యవస్థలు ఉండి తీరాలి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అది సాధ్యపడుతుందా? అంటే సాధ్యం కాదనే చెప్పాలి.అడుసు తొక్కనేల, కాలు కడగనేల అనే సామెత అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్‌కు అతికినట్లుగా సరిపోతుంది. ఎందుకంటే, అధికారపగ్గాలు చేపట్టిననాటినుంచీ ఆయన చేస్తున్న పని అదే. తాజాగా ఇరాన్ విషయంలోనూ అదే జరుగుతోంది. అణు ఒప్పందం కుదుర్చుకోకపోతే బాంబు దాడికి సైతం వెనుకాడబోమంటూ ఆయన హెచ్చరిస్తున్నారు. అణ్వాయుధాలు సమకూర్చుకునే దిశగా ఇరాన్ యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని భారీయెత్తున చేపట్టడం అమెరికాకు, దాని మిత్రదేశం ఇజ్రాయెల్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అయితే, ఇరాన్ ఎందుకిలా చేస్తోందని ప్రశ్నించుకుంటే అందుకు ట్రంప్ మహాశయుడే కారణమని చెప్పకతప్పదు.ఒకప్పుడు ఇరాన్ అణ్వాయుధాల తయారీయే లక్ష్యంగా పెట్టుకుని, ఆ దిశగా శుద్ధిచేసిన యురేనియం నిల్వలను భారీగా సమకూర్చుకోవడం మొదలుపెట్టింది.

# ధీరోదాత్త వనిత సునీత





ప్రపంచ ప్రజలు అందరూ వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూతలానికి క్షేమంగా తిరిగి రావడాన్ని ఆసక్తితో, అచ్చెరువుతో చూశారు. ఆ సమయంలో గూగుల్ ట్రెండ్స్ ప్రకారం సునీతా విలియమ్స్ పేరుతో ఆన్‌లైన్ శోధన 2 మిలియన్లకు చేరుకుంది. కల్పనా చావ్లా తర్వాత అంతరిక్షంలోకి వెళ్ళిన భారతీయ వారసత్వం కలిగిన రెండవ అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ అనుభవశాలియైన సుప్రసిద్ధ నాసా వ్యోమగామి, మాజీ అమెరికన్ నేవీ కెప్టెన్, అంతర్జాతీయ అంతరిక్ష సంస్థ కమాండర్. ఆమె సెప్టెంబర్ 19, 1965న ఒహాయోలోని యూక్లిడ్‌లో డాక్టర్ దీపక్ పాండ్యా, బోన్నీ పాండ్యా దంపతులకు జన్మించారు. ఆమె తండ్రి దీపక్ పాండ్యా ఒక న్యూరో -అనాటమిస్ట్.ఆయన భారతదేశంలో గుజరాత్ రాష్ట్రంలోని ఝులాసాన్ గ్రామంలో జన్మించాడు. సునీత భర్త మైఖేల్ విలియమ్స్. నీధామ్, మసాచుసెట్స్ ఆమె స్వస్థలం. నీధామ్ హైస్కూల్లో చదువుకుని, 1987లో అమెరికన్ నేవల్ అకాడమీ నుండి ఫిజికల్ సైన్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 1995లో ఫ్లోరిడా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో పిజి పట్టా పొందారు. అంతరిక్ష యానానికి ప్రసిద్ధి చెందిన విలియమ్స్ ఆశావహులైన వర్తమాన, భవిష్యత్ వ్యోమగాములకు ఒక శక్తివంతమైన ఆదర్శమూర్తిగా నిలిచారు. ప్రజలు భావించినట్లు ఆమె అంతరిక్షంలో ఇరుక్కుపోలేదు లేదా చిక్కుకు పోలేదు అని నాసా స్పష్టం చేసింది.

ఆ వ్యోమగాములను రక్షించడానికి అంతరిక్ష సంస్థ అన్ని వేళలా లైఫ్‌బోట్స్‌ను సిద్ధంగా ఉంచింది. అయితే వారిని తిరిగి తీసుకురావడానికి ఏజెన్సీ సరైన సమయం కోసం వేచివుంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో తొమ్మిది నెలలు గడిపి నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ క్రూ-9 బృందంతో కలిసి మార్చి 19, బుధవారం తెల్లవారుజామున భూమికి తిరిగి వచ్చారు. ఆమె త్వరలో భారత దేశానికి రానున్నదని ఆమె బంధువు తెలియపరిచారు. సునీతా విలియమ్స్ కెరీర్‌లో మొత్తం 62 గంటల 6 నిమిషాలు అంతరిక్షంలో నడిచిన మొదటి మహిళా వ్యోమగామి. నాసా సంస్థ సర్వకాలిక స్పేస్ వాక్ జాబితాలో ఆమెది నాల్గవ స్థానం. విలియమ్స్ మూడు అంతరిక్ష యాత్రలలో 608 రోజులు అంతరిక్షంలో గడిపారు. జూన్ 1998లో నాసా వ్యోమగామిగా ఎంపికైన సునీతకు ఆగస్టు 1998లో శిక్షణ మొదలైంది.

తన మొదటి అభియానం తర్వాత, ఆమె ఆస్ట్రోనాట్ ఆఫీస్ సహాయక అధికారిగా పదవి చేపట్టారు. అటుపై ఆమె ఎక్స్‌పెడిషన్ 32లో ఫ్లైట్ ఇంజినీర్‌గా, ఎక్స్‌పెడిషన్ 33లో అంతర్జాతీయ అంతరిక్ష స్టేషన్ కమాండర్‌గా దీర్ఘకాలిక మిషన్‌కు మద్దతునిచ్చారు. నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ జూన్ 5, 2024న బోయింగ్ స్టార్లైనర్ అంతరిక్ష నౌకలో దాని మొదటి సిబ్బందితో కూడిన విమానాన్ని ప్రయోగించారు. జూన్ 6న అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. మొదట్లో దాదాపు ఒక వారం పాటు ఈ అంతరిక్షయానం కొనసాగుతుందని భావించినప్పటికీ, వారి స్టార్లైనర్ మిషన్ బోయింగ్ స్టార్లైనర్ క్యాప్సూల్లో సమస్యల కారణంగా ఈ అభియానం తొమ్మిది నెలలకు పైగా పొడిగించవలసి వచ్చింది.

అందుచేత వారు తిరిగి రావడంలో ఆలస్యం జరిగింది. స్టార్లైనర్ సిబ్బంది లేకుండా తిరిగి రావాలని నాసా సంస్థ నిర్ణయించిన తర్వాత, ఈ ఇద్దరు వ్యోమగాములు ఎక్స్‌పెడిషన్ 71/72 సిబ్బందిగా మారారు. మార్చి 2025లో స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌకలో భూతలానికి క్షేమంగా తిరిగి వచ్చారు.వారి మిషన్ అనుకున్న వ్యవధి కంటే చాలా ఎక్కువగా విస్తరించినప్పటికీ విలియమ్స్, విల్మోర్ తమ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నారు. వారు 900 గంటలకు పైగా పరిశోధన, అభివృద్ధిలో నిమగ్నమై, 150కి పైగా శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించారు.

జీవవ్యవస్థలపై సూక్ష్మగురుత్వాకర్షణ ప్రభావాలను అధ్యయనం చేయడం, దీర్ఘకాలిక అంతరిక్ష ప్రయాణానికి కొత్త సాంకేతికతలను పరీక్షించడం వారి ముఖ్యమైన అధ్యయనాలలో కొన్ని. వారి ముఖ్యమైన ప్రయోగాలలో ఒకటి యూరోపియన్ ఎన్హాన్స్డ్ ఎక్స్‌ప్లోరేషన్ ఎక్సైజ్ డివైస్ (ఈ4డి) ని పరీక్షించడం. ఇది సైక్లింగ్, రోయింగ్, రెసిస్టెన్స్ వ్యాయామాలను మిళితం చేస్తుంది.ఇది వ్యోమగాములు అంతరిక్షంలో తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కండరాలు, ఎముకలు దృఢత్వాన్ని కోల్పోవటం గురించిన వారి పరిశోధన భవిష్యత్‌లో అంతరిక్షయానాలకు కీలకం అవుతుంది. వ్యోమగాములు భూమి మీదకు తిరిగి వచ్చాక 'వాస్కులర్, కార్డియో రీకండిషనింగ్' చేయించుకోవలసి ఉంటుంది.

వ్యోమగాముల శరీరం మైక్రోగ్రావిటీలో ఉండటానికి అలవాటు పడటం చేత, తల తిరుగుతున్నట్లు, లేవడానికి ఇబ్బందిపడుతున్నట్లు అనిపిస్తుంది' అని నాసాకు చెందిన స్టీవ్ స్టిచ్ మీడియాతో అన్నారు. సాహసనారి కల్పన కల్పన తొలి భారతీయ అమెరికన్ వ్యోమగామి. అంతరిక్షంలోకి వెళ్ళిన తొలి భారతీయ మహిళ. ఆమె తొలిసారిగా 1997లో స్పేస్ షటిల్ కొలంబియాలో మిషన్ స్పెషలిస్ట్ పదవిలో ప్రైమరీ రోబోటిక్ ఆర్మ్ ఆపరేటర్‌గా ప్రయాణించారు. కల్పనా చావ్లా పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాల నుండి ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పొందారు. ఈ కోర్సును ఎంచుకునేటప్పుడు, భారతదేశంలో ఈ కెరీర్ మార్గాన్ని అనుసరించే అమ్మాయిలకు పరిమిత అవకాశాలు ఉన్నందున, ప్రొఫెసర్లు ఆమెను నిరుత్సాహపరిచే ప్రయత్నం చేశారు. అయితే, చావ్లా ఇదే తాను నిర్ణయించుకున్న అంశమని పట్టుబట్టారు.

ారతబాలికలకు సైన్స్ విద్య అవకాశాలను అందించడం పట్ల చావ్లాకు ఎంతో మక్కువ ఉండేది. ఆమె వ్యోమగామిగా ఉన్న సమయంలో కల్పన చదువుకున్న బడి పిల్లలకు నాసా సంస్థ సమ్మర్ స్పేస్ ఎక్స్‌పీరియన్స్ కార్యక్రమంలో పాల్గొనమని ఆహ్వానించింది. 1998 నుండి ప్రతి సంవత్సరం, ఆ స్కూల్ ఇద్దరు బాలికలను హ్యూస్టన్‌లోని ఫౌండేషన్ ఫర్ ఇంటర్నేషనల్ స్పేస్ ఎడ్యుకేషన్ యునైటెడ్ స్పేస్ స్కూల్‌కు పంపేది. కల్పన ఆ బాలికలను తన ఇంటికి భారతీయ విందుకు ఆహ్వానించేది. కల్పనా చావ్లా కొలంబియా అంతరిక్ష షటిల్ (1997) నుండి అనేక ప్రయోగాలను నిర్వహించింది. వాటిలో సూక్ష్మగురుత్వాకర్షణలో మొక్కల పునరుత్పత్తిని అధ్యయనం చేసే ప్రాజెక్టులు, అంతరిక్షంలో పదార్థాలు ఎలా ప్రవర్తిస్తాయో అధ్యయనం చేయడం వంటివి ఉన్నాయి. అదనంగా, చావ్లా రోబోటిక్ ఆర్మ్ ఉపయోగించి స్పార్టాన్ 201 అనే ఉపగ్రహాన్ని మోహరించారు. ఇది సూర్యుని బయటి పొర అయిన కరోనాను అధ్యయనం చేయడానికి ఉద్దేశించబడింది. 2003లో, స్పేస్‌షటిల్ కొలంబియా విపత్తులో దురదృష్టవశాత్తు మరణించిన ఏడుగురు సిబ్బందిలో కల్పన ఒకరు. అయితే, చావ్లా వారసత్వం కొనసాగుతోంది. ముఖ్యంగా, ఆమె ప్రతిభ, కృషి భారతదేశంలోనే గాక ప్రపంచ వ్యాప్తంగా యువత అంతరిక్షయానంలో కెరీర్లను పరిగణించేలా ప్రేరణ నిచ్చింది.- %ూాంజవతీఅంవవవత్ – %ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ప్రాంగణంలో నోట్ల కట్టల దగ్ధం వ్యవహారం న్యాయ వ్యవస్థపై కమ్ముకున్న అసంతృప్తి, అవిశ్వాసులకు ఆజ్యం పోస్తోంది. ఈ విషయమై బహిరంగ దర్యాప్తుకు, చర్చకు అటు సుప్రీం కోర్టు, ఇటు కేంద్ర ప్రభుత్వం సైతం నిరాకరించడంతో న్యాయ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. సాధారణ నేర దర్యాప్తు ప్రక్రియకు తిలోదకాలిచ్చి, అంతర్గత విచారణ పేరుతో కనీసం ఎఫ్ఐఆర్ దాఖలుకు సైతం సుప్రీం కోర్టు నిరాకరిస్తుంది. అంతర్గత విచారణ నివేదిక అనంతరం చూద్దాం అంటున్నది. మరోవంక, ఈ విషయమై రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ చొరవ తీసుకొని తన ఛాంబర్‌లో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు గాని పార్లమెంట్ ఉభయ సభలలో ఈ విషయమై చర్చించేందుకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేయడం లేదు.

పజాస్వామ్యానికి పుట్టినిల్లు, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం అని చెప్పుకునే మన దేశంలో మాత్రమే పార్లమెంటు సభ్యులు తమ జీతాలను తామే పెంచుకొంటుంటారు. న్యాయమూర్తులను న్యాయమూర్తులే నియమించుకొంటుంటారు. ఈ వ్యవస్థలపై వస్తున్న తీవ్రమైన ఆరోపణల విషయంలో బహిరంగ విచారణకు సిద్ధపడరు. నోట్ల కట్టల దగ్ధం విషయంలో జస్టిస్ వర్మను దోషిగా పేర్కొనేందుకు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తన నివేదికలో స్పష్టం చేశారు. ఆ నివేదికను వెబ్ సిట్‌లో ప్రచురించడం ద్వారా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజయ్ ఖన్నా అత్యున్నత స్థాయిలో పారదర్శకతకు దోహదపడ్డారని ప్రశంసలు అందుకున్నారు. అయితే ఆ వెంటనే ఈ విషయమై ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా సుప్రీం కోర్టు నివారించడం విస్మయం కలిగిస్తోంది.మూడు నెలల వ్యవధిలో న్యాయమూర్తులపై ఆంతరంగిక విచారణకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ ఖన్నా ఆదేశించడం ఇది రెండో సంఘటన కావడం గమనార్హం. గత డిసెంబర్‌లో అలహాబాద్ న్యాయమూర్తి శేఖర్ యాదవ్ ఉమ్మడి పౌరస్మృతి గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసినప్పుడు సైతం ఇటువంటి నిర్ణయమే తీసుకున్నారు. మరోవంక జస్టిస్ వర్మను బార్ అసోసియేషన్‌ల అభ్యంతరాలను ఖాతరు చేయకుండా అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయడం ద్వారా సుప్రీం కోర్టుతో పాటు, కేంద్ర ప్రభుత్వం సైతం వ్యవహరించిన తీరు మన న్యాయవ్యవస్థలో ఎటువంటి జవాబుదారీతనానికి దోహదపడదని స్పష్టం అవుతుంది. అయితే నేడు న్యాయస్థానాలు, న్యాయమూర్తుల ప్రవర్తన పట్ల సమాజం సునిశితంగా గమనిస్తోంది మరచిపోతున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా, డిజిటల్ మీడియాలలో వారి వ్యవహారాలు తరచూ బహిర్గతం అవుతున్నాయి.అదే విధంగా అవినీతి ఆరోపణలు తలెత్తినప్పుడు ఆరోపణలకు గురైన వారిని బదిలీ చేయడం ద్వారా ప్రజల దృష్టి మళ్లించే పాతకాలపు ప్రయత్నాలు ఇప్పుడు చెల్లుబాటు కావని కూడా గుర్తించాలి. అదే ధోరణిలో వెంటనే జస్టిస్ వర్మను అలహాబాద్‌కు బదిలీ చేస్తూ కొలీజియం నిర్ణయం తీసుకోగానే 'మీకు పనికిరాని చెత్త'ను మాకు పంపుతారా? అంటూ అలహాబాద్ బార్ అసోసియేషన్ ఆగ్రహం, నిరసన వ్యక్తం చేయడం గమనించాలి.

# పెడదారిన బంగ్లాదేశ్

కోరి కొరివితో తల గోక్కోవాలనుకుంటే ఎవరేం చేయగలరు? పొరుగున ఉన్న బంగ్లాదేశ్ చేస్తున్నది అదే. షేక్ హసీనా ప్రభుత్వం పతనమయ్యాక నోబెల్ బహుమతి విజేత మహ్మద్ యూనుస్ నాయకత్వంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం వింత పోకడలను గమనిస్తే ఆ దేశం అంతకంతకు పతనావస్థకు చేరువవుతోందని అనిపించకమానదు. హసీనాకు రాజకీయ ఆశ్రయమిచ్చిందనే అక్కసుతో ఇండియాతోనూ, యుఎస్ ఎయిడ్ నిధులను నిలిపివేసిందనే దుగ్ధతో అమెరికాతోనూ వైరం పెంచుకుంటున్న యూనుస్ ప్రభుత్వం శత్రువుకి శత్రువు మనకు మిత్రుడనే చందంగా చైనా, పాకిస్తాన్‌లతో స్నేహ సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా పావులు కదుపుతోంది.

ఇందులో భాగమే బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు యూనుస్ చైనా పర్యటన. ఇరుగు పొరుగు దేశాలతో స్నేహ సంబంధాలను కాంక్షించడం ఏమాత్రం తప్పుకాదు. ఆ మాటకొస్తే, తన ప్రభుత్వం పతనం కావడానికి ముందు షేక్ హసీనా కూడా చైనాలో పర్యటించి వచ్చారు. కానీ, యూనుస్ తాజా పర్యటన వెనుక అంతరార్థం వేరు. ఇండియాకు వ్యతిరేకంగా చైనాతో చేతులు కలపాలనేది ఆయన వ్యూహంగా కనబడుతోంది. పెట్టుబడులు ఆశించడంతో సరిపెట్టుకోకుండా ఇండియాపై అక్కసు వెళ్లగక్కడం ద్వారా చైనాకు మరింత దగ్గర కావాలనే ఉబలాటం ఆయన మాటల్లో ప్రస్ఫుటంగా కనిపించింది. 'ఇండియాలోని ఈశాన్య రాష్ట్రాలకు సముద్రమార్గం లేదు. ఈ రాష్ట్రాలకు ఒక రకంగా మేమే సాగర రక్షకులం కాబట్టి చైనా తన ఆర్థిక బేస్‌ను విస్తరించుకోవడానికి ఈ ప్రాంతం అన్ని విధాలా అనుకూలం' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇండియా పట్ల ఆయనకున్న ద్వేషాన్ని చెప్పకనే చెబుతున్నాయి. యూనుస్‌తో సహా ఆయన మంత్రివర్గంలోని 24 మందికి ఎలాంటి పాలనానుభవం లేకపోవడమే ఇప్పుడు బంగ్లాదేశ్ భవిష్యత్తుకు పెనుముప్పుగా గోచరిస్తోంది. ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందన్నట్లు దేశంలో అంతర్గతంగా చెలరేగుతున్న అల్లర్లను, హింసాకాండను అణచివేయడంలో విఫలమైన యూనుస్.. చైనా, పాకిస్తాన్ వంటి దేశాలకు దగ్గరయ్యేందుకు అర్రులు చాస్తున్నారు. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పటివరకూ భారత ప్రధాని మోడీని కలుసుకునేందుకు యూనుస్ చేసిన ప్రయత్నాలేమీ లేకపోగా ఇండియాను కాదని చైనాలో పర్యటించడాన్ని బట్టి ఆయన తెంపరితనం ఏమిటో అర్థమవుతున్నది.బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో యూనుస్ ప్రభుత్వం విఫలమైందని మోడీ ప్రభుత్వం ఆగ్రహంతో ఉంది.ఇదే విషయంలో అమెరికా సైతం పలుమార్లు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో చైనాకు దగ్గర కావాలనుకోవడం ఆత్మహత్యసదృశం అవుతుందనే వాస్తవాన్ని యూనుస్ ప్రభుత్వం పాకిస్తాన్‌ను చూసైనా గ్రహించాలి. ఆర్థిక కారిడార్ నిర్మాణం పేరిట పాకిస్తాన్‌కు ఇబ్బడిముబ్బడిగా రుణాలిచ్చి ఆ దేశాన్ని తన చేతిలో పెట్టుకున్న చైనాకు ఇప్పుడు యూనుస్ పుణ్యమాని బంగ్లాదేశ్‌లోనూ పాగా వేసే అవకాశం చిక్కింది. చైనా రుణపాశానికి చిక్కితే దాసోహమనడం తప్ప మరో మార్గం ఉండదన్నమాటే. పాకిస్తాన్ నుంచి విడివడి, బంగ్లాదేశ్‌గా ఆవిర్భవించడం వెనుక ఇండియా పోషించిన పాత్ర ఏమిటో ఎవరిని అడిగినా చెబుతారు.

ఇరు దేశాల మధ్య గత ఐదున్నర దశాబ్దాలుగా స్వేచ్ఛా వాణిజ్యం, ద్వైపాక్షిక బంధం దృఢంగా పెనవేసుకున్నాయి. విద్యుత్, ఇంధన రంగాల్లో బంగ్లాదేశ్‌కు ఇండియా సహకారం అత్యంత ఆవశ్యకం. అలాగే బంగ్లాదేశ్‌లో రాజకీయ సుస్థిరత ఇండియాకు ఎంతో కీలకం. బంగ్లాదేశ్‌లో మతపరమైన ఉద్రిక్తతలు, అల్లర్లు చెలరేగితే ఈశాన్య రాష్ట్రాలతో పాటు పశ్చిమ బెంగాల్‌లోనూ ఉగ్రవాదం భగ్గుమనే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఇండియా తన రాజకీయ విజ్ఞతను ప్రదర్శించడం వాంఛనీయం. యూనుస్ తాత్కాలిక ప్రభుత్వం మరో పది నెలలు అధికారంలో ఉండవచ్చు.ఆ తర్వాత జరిగే ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో చెప్పడం కష్టం. కాబట్టి బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ, కొత్తగా ఏర్పడిన నేషనల్ సిటిజన్ పార్టీలతో సంప్రదింపులు ప్రారంభించాలి. అదే సమయంలో ఈశాన్య ప్రాంతంలో ఉగ్రవాదం తలెత్తకుండా సరిహద్దులను పటిష్టం చేయాలి. మరోవైపు ఇంట గెలవకుండా రచ్చ గెలవాలనుకుంటున్న యూనుస్ ప్రభుత్వం ఇకనైనా వాస్తవాలను గ్రహించడం మంచిది. మైనారిటీలపై జరుగుతున్న దాడులను, విద్యార్థులలో పెరుగుతున్న అసమ్మతిని అరికట్టి, వీలైనంత త్వరగా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం చేయడం యూనుస్ ప్రభుత్వం ప్రధాన కర్తవ్యం.

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన యువ నాయకులు



సత్యమేవజయతేబిమనూర్‌మనూర్ మండలం దోసపల్లి గ్రామంలో యువ నాయకులు బిరాదర్ దత్తు సన్న బియ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం ఇస్తుందని వారు అన్నారు ఈకార్యక్రమంలో బిరాదర్ రాజు , సింగూర్ సత్యనారాయణ,డీలర్ అశోక్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డా. వీరేంద్ర కుమార్ తో భేటి అయిన తెలంగాణ బిసి నాయకులు



సత్యమేవజయతేబితెలంగాణరాష్ట్రంలో కులగణన చేసి అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్లు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపడం జరిగిందని మహేష్ కుమార్ గౌడ్ కేంద్ర మంత్రికి వివరించారు. కేంద్రం ఆమోదించి రిజర్వేషన్లు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, ఎంపీ మల్లు రవి, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహచర ఎమ్మెల్యే లు నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డా. వీరేంద్ర కుమార్ తో భేటి అయిన తెలంగాణ బిసి నాయకులు



సత్యమేవజయతేబితెలంగాణరాష్ట్రంలో కులగణన చేసి అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్లు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపడం జరిగిందని మహేష్ కుమార్ గౌడ్ కేంద్ర మంత్రికి వివరించారు. కేంద్రం ఆమోదించి రిజర్వేషన్లు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, ఎంపీ మల్లు రవి, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహచర ఎమ్మెల్యే లు నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సోదరుడు జితేంద్రనాథ్ షేట్కార్



సత్యమేవజయతేబినారాయణఖేడ్‌జహీరాబాద్ నియోజకవర్గంన్యాల్కల్ మండలం హుమ్నాపూర్ గ్రామానికి చెందిన మాలిపాటేల్ మారుతీ కూతురి వివాహ వేడుకల్లో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ సోదరుడు జితేంద్రనాథ్ షేట్కార్, వారితో పాటు పీసీసీ సభ్యులు శంకరయస్వామి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు మరియు నారాయణఖేడ్ నియోజికవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు, గుణవత్ పటేల్, సుభాష్ గౌడ్, అశోక్ మాజీ సర్పంచ్,శివషార్ణప్ప, బసయ్య స్వామి తదితరులు కలరు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన యువనేత సాగర్ షేట్కార్



సత్యమేవజయతేబిమనూర్‌నారాయణఖేడ్ నియోజికవర్గం మనూర్ మండల్ బోరంచ గ్రామానికి చెందిన స్వాతిని రవి తల్లి అనారోగ్యం తో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన తెలుసుకొని వారిని మరియు అదే గ్రామానికి చెందిన గుండప్ప సౌకరి గుండె ఆపరేషన్ చేసుకొని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి యువనేత సాగర్ షేట్కార్ వెళ్లి వారిని పరామర్శించిన వారి యోగ క్షేమలు తెలుసుకోవడం జరిగింది వారితో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పటేల్, గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నారాయణ, శాంతప్ప,బూసి రెడ్డి తదితరులు కలరు

# బిమ్స్‌టెక్ సదస్సుకు ప్రధాని మోదీ.. అసలు అంటే ఏమిటి,




బిమ్స్‌టెక్ బిమ్స్‌టెక్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద మోదీ థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ చేరుకున్నారు. భారతదేశ పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, భూటాన్, మయన్మార్ కూడా ఇందులో పాల్గొంటున్నాయి. బిమ్స్‌టెక్ అంటే ఏమిటి, ఈ సంస్థ ఎందుకు స్థాపించారు. ఎన్ని దేశాలు దీనిలో సభ్యులుగా ఉన్నాయో తెలుసుకుందాం.

%బిమ్స్‌టెక్ సదస్సులో పాల్గొనేందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం(ఏప్రిల్ 3) థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ చేరుకున్నారు. బహుళ రంగాల సాంకేతిక, ఆర్థిక సహకారం కోసం బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ అనే వేదికను ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో భారతదేశ పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, భూటాన్, మయన్మార్ పాల్గొంటున్నాయి. ఇటీవల సంభవించిన మయన్మార్, థాయిలాండ్ భూకంపం వల్ల కలిగిన వినాశనాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ఈ సమావేశం జరుగుతోంది.

భారత ప్రధాని మోదీ రాక ముందే, ఆపరేషన్ బ్రహ్మ ద్వారా భారతదేశం ఈ దేశాలకు సహాయం అందించింది. భారత సైనికులు నౌకల ద్వారా అన్ని రకాల సహాయం అందించారు. ఈ సమావేశం ముగిసిన తర్వాత, అన్ని సభ్య దేశాలు మయన్మార్, థాయిలాండ్‌లకు వ్యక్తిగతంగా లేదా సమిష్టిగా సహాయం అందించే అవకాశం ఉంది. ఈ శిఖరాగ్ర సమావేశం ఎందుకు జరుగుతోంది? ఎందుకు స్థాపించారు? అది ఎప్పుడు జరిగింది? దాని సభ్య దేశాలు ఏవి? సంస్థ ప్రధాన లక్ష్యం ఏమిటి? ఇది ఎలా పనిచేస్తుంది? భారతదేశానికి ఇది ఎందుకు ముఖ్యమైనది? తెలుసుకుందాం..!

ప్రాంతీయ సహకార ఉద్దేశ్యంతో %బిమ్స్‌టెక స్థాపించారు. ఇది బ్యాంకాక్ డిక్లరేషన్ ప్రకారం 1997 జూన్ 6న స్థాపించడం జరిగింది. ప్రస్తుతం దాని సభ్య దేశాల సంఖ్య ఏడు. వీటిలో, భారతదేశం, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, భూటాన్ అనే ఐదు దేశాలు దక్షిణాసియా నుండి మయన్మార్, థాయిలాండ్ ఆగ్నేయాసియా నుండి ఉన్నాయి. ప్రారంభంలో దాని సభ్య దేశాలలో భారతదేశం, బంగ్లాదేశ్, శ్రీలంక, థాయిలాండ్ మాత్రమే ఉండేవి. అప్పుడు దాని పేరు బంగ్లాదేశ్, ఇండియా, శ్రీలంక, థాయిలాండ్ ఆర్థిక సహకారం (%దీ×ూు-జుజ%). తరువాత మయన్మార్ దానిలో చేరినప్పుడు, సంస్థ పేరు %దీ×మీూ-జుజ% గా మార్చారు. 2004 సంవత్సరంలో, భూటాన్, నేపాల్ కూడా చేరాయి. ఆ తరువాత దాని పేరు బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ-సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ (%దీ×మీూజుజ%) గా మారింది.

బంగాళాఖాతంతో అనుసంధానించిన దేశాల ఆర్థిక పురోగతి, పరస్పర సహకారం, ప్రాంతీయ సవాళ్లను సంయుక్తంగా ఎదుర్కొనే విధానం, పరస్పర ప్రయోజనాలపై చర్చ మొదలైనవి ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. సహకారం, సమానత్వ భావనను సృష్టించడంతో పాటు, విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఒకరికొకరు బహిరంగంగా సహాయం చేసుకోవడం. అలాగే సమాన సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత, రాజకీయ స్వాతంత్ర్యం, అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకపోవడం, శాంతియుత సహజీవనం, పరస్పర ప్రయోజనం, సభ్య దేశాల మధ్య ఇతర ద్వైపాక్షిక, ప్రాంతీయ, బహుపాక్షిక సహకారం వంటి అంశాలు కూడా ఈ ముఖ్యమైన సంస్థ ప్రధాన సూత్రాలలో చేర్చారు.

ఈ సంస్థ సభ్య దేశాలకే కాదు, ప్రపంచానికి కూడా చాలా ముఖ్యమైనది. మీడియా నివేదికల ప్రకారం, ప్రపంచ మొత్తం జనాభాలో 22 శాతానికి పైగా ఈ ఏడు దేశాలలో నివసిస్తున్నారు. మొత్తం ప్రపంచ వాణిజ్యంలో నాలుగో వంతు కంటే ఎక్కువ బంగాళాఖాతం గుండా వెళుతుంది. సభ్య దేశాల మొత్తం %+ఙూ% దాదాపు 4 అమెరికన్ ట్రిలియన్ డాలర్లు ఉంటుందని చెబుతున్నారు.

ఈ సంస్థ, దాని సభ్య దేశాలు ప్రపంచానికి ఎంత ముఖ్యమో చెప్పడానికి ఈ గణాంకాలు సరిపోతాయి. %దీ×మీూజుజ% చొరవతో, సభ్య దేశాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులపై పని జరిగింది. వీటిలో భారతదేశం, మయన్మార్‌లను కలిపే కలదాన్ మల్టీ మోడల్ ప్రాజెక్ట్, భారతదేశం, థాయిలాండ్‌లను మయన్మార్ ద్వారా కలిపే ఆసియా త్రైపాక్షిక రహదారి ప్రయాణీకుల, వస్తువుల రవాణా సజావుగా సాగడానికి బంగ్లాదేశ్-భారతదేశం-భూటాన్-నేపాల్ మోటారు వాహనాల ఒప్పందం ఉన్నాయి.

%దీ×మీూజుజ% శాశ్వత సచివాలయం బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో స్థాపించారు. ఇది 2014 సంవత్సరంలో స్థాపించడం జరిగింది. భారతదేశానికి చెందిన సీనియర్ దౌత్యవేత్త ఇంద్రమణి పాండే ప్రస్తుతం ఈ ముఖ్యమైన సంస్థకు సెక్రటరీ జనరల్‌గా ఉన్నారు. ఈ సచివాలయానికి అయ్యే ఖర్చులో భారతదేశం 32 శాతం వాటాను అందిస్తుంది.ఈ సంస్థ భారతదేశానికి చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. ఇది భారతదేశం మూడు ప్రధాన విధానాలను ముందుకు తీసుకెళ్లడానికి అవకాశాన్ని ఇస్తుంది. ఈ సంస్థ భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాల నైబర్‌హుడ్ ఫస్ట్, యాక్ట్ ఈస్ట్, ఆర్థిక అభివృద్ధి ప్రణాళికలకు రెక్కలు ఇస్తుంది. 'నైబర్‌హుడ్ ఫస్ట్' అనేది భారతదేశం విధానం, దీని ప్రకారం అది తన పొరుగు దేశాలకు సహాయం చేయడానికి చొరవ తీసుకుంటుంది. యాక్ట్ ఈస్ట్ పాలసీ కింద, భారతదేశం ఆగ్నేయాసియా దేశాలతో తనను తాను అనుసంధానించుకుంటుంది. వారితో పరస్పర సహకారాన్ని ఏర్పరుస్తుంది.బంగాళాఖాతం చుట్టూ ఉన్న దేశాలలో చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ విస్తరణ ప్రభావాన్ని ఎదుర్కోవడానికి ఇది ఒక అవకాశాన్ని అందిస్తుంది. భారత్-పాకిస్తాన్ మధ్య ఉన్న చేదు సంబంధాల కారణంగా, దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం (%ూూూ=జ%) ఇప్పుడు అప్రధానంగా మారింది. అటువంటి పరిస్థితిలో, ఈ సంస్థ పాత్ర భారతదేశానికి మరింత ముఖ్యమైనది. జనాభాతో పాటు, సభ్య దేశాలు ప్రతి అంశంలోనూ బలమైన భారతదేశానికి ప్రతి రకమైన అవకాశాన్ని తెస్తాయి.

థాయిలాండ్‌లో 6వ శిఖరాగ్ర సమావేశం

దాదాపు 28 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ సంస్థ ఇప్పటివరకు మొత్తం ఆరు శిఖరాగ్ర సమావేశాలను నిర్వహించింది. ఆరవ శిఖరాగ్ర సమావేశం రెండు రోజుల పాటు అంటే ఏప్రిల్ 3, 4 తేదీలలో థాయిలాండ్‌లో జరుగుతోంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఒక శిఖరాగ్ర సమావేశం నిర్వహించాలని, దీనిలో సభ్య దేశాల అధిపతులు పాల్గొనాలని మొదట నిర్ణయించారు. ఈ సంస్థ అత్యున్నత సంస్థ శిఖరాగ్ర సమావేశం. ఐదవ శిఖరాగ్ర సమావేశం మార్చి 2022లో శ్రీలంకలో జరిగింది. నాల్గవ శిఖరాగ్ర సమావేశం ఆగస్టు 2018లో నేపాల్ రాజధాని ఖాట్మండులో జరిగింది. ప్రతి సంవత్సరం విదేశాంగ మంత్రుల స్థాయి సమావేశాలను నిర్వహించాలనే నిబంధన కూడా ఉంది. అదేవిధంగా, విదేశాంగ మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారుల సమావేశాలు కూడా ఎప్పటికప్పుడు జరుగుతున్నాయి. ఢాకాలో ప్రతి నెలా వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరుగుతాయి. సభ్య దేశాల రాయబారులు లేదా వాటి ప్రతినిధులు ఇందులో పాల్గొంటున్నారు. ప్రైవేట్ రంగం భాగస్వామ్యాన్ని నిర్ధారించే లక్ష్యంతో ఆర్థిక వేదిక, వ్యాపార వేదిక కార్యక్రమాలను నిర్వహించడానికి కూడా ఒక నిబంధన ఉంది.

ˇత సంవత్సరం ఆగస్టు 6 నుండి 8 వరకు న్యూఢిల్లీలో మొదటి %దీ×మీూజుజ% వ్యాపార సదస్సు జరిగింది. ఈ విషయంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ %జ××% సహాయం తీసుకుంది. %దీ×మీూజుజ% అధ్యక్ష పదవి అక్షర క్రమంలో దేశాలకు వెళుతుంది. ఇప్పటివరకు భారతదేశం రెండుసార్లు, బంగ్లాదేశ్ రెండుసార్లు, శ్రీలంక రెండుసార్లు, మయన్మార్ రెండుసార్లు, నేపాల్ ఒకసారి, థాయిలాండ్ ఒకసారి అధ్యక్ష పదవిని చేపట్టాయి. అధ్యక్ష పదవి క్రమం సాధారణంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మారుతుంది.

నేక మంచి విషయాలు, నిర్ణయాల మధ్య, %దీ×మీూజుజ% ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా తక్కువేమీ కాదు. చాలా పని చేయాల్సి ఉంటుంది. ఈ సంస్థ ముందుకు సాగాలంటే భారతదేశం, అన్నయ్య పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఈ సంస్థ చాలాసార్లు ఆర్థిక సంక్షోభాన్ని కూడా ఎదుర్కొంటుంది. నిర్దేశించిన ఎజెండా ప్రకారం ప్రతిదీ జరిగితే, %దీ×మీూజుజ% తన లక్ష్యాలను సులభంగా సాధించగలదు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం ద్వారా ఒకరికొకరు సహాయ హస్తం అందించడం, బంగ్లాదేశ్, మయన్మార్ వంటి దేశాలు అంతర్గత సమస్యలను ఎదుర్కుంటున్నాయి. కానీ %దీ×మీూజుజ% మౌనంగా ఉంది. ఈ విషయం సంస్థ చొరవ ఎంతో ముఖ్యమని దౌత్య నిపుణులు భావిస్తున్నారు. చూడాలి మరీ ఈ సంస్థ మున్ముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో?

## నూతన గృహప్రవేశం వేడుకల్లో పాల్గొన్న ఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్



సత్యమేవజయతేబినారాయణఖేడ్‌నారాయణఖేడ్ నియోజకవర్గం మండలం ఏపీఎం వంశీకృష్ణ నూతన గృహప్రవేశం అ%శీ%భోజీ కాలనీలో వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ నజీబ్ పాల్గొని నూతన గృహప్రవేశం చేసిన వంశీకృష్ణకీ ఆశీర్వాధించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.వారితో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ పరశురాం, కౌన్సిలర్లు అభిషేక్ సెట్కార్, పుటాల విట్టల్ ,వీరారెడ్డి, నర్సింలు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్లినిక్ ప్రారంభం వేడుకల్లో డిసిసి ప్రధాన కార్యదర్శి



సత్యమేవజయతేబినారాయణఖేడ్‌నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం గ్రామంలో డా.చంద్రశేఖర్ నూతన క్లినిక్ ఓపెనింగ్ లో పాల్గొన్న డిసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి నూతన క్లినిక్ డా శేఖర్ కి శుభాకాంక్షలు తెలుపుతు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని వారు తెలిపారు.వారితో మాజీ పిఎసియస్ చైర్మెన్,మనోజ్ పాటిల్ భూమ్ రెడ్డి,చంద్ర రెడ్డి,కుర్తె శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, జైరాజ్, పరుశరామ్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాపర్టీ టాక్స్ వసూలులో ఖేడ్ మున్సిపాలిటీ నెంబర్ వన్ స్థానం




సత్యమేవజయతేబినారాయణఖేడ్‌నారాయణఖేడ్ మున్సిపాలిటీ 2023-24 మరియు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో అత్యధికంగా టార్గెట్ చేసినందుకు తెలంగాణలోనే ఉత్తమ మున్సిపాలిటీగా ఎంపికైన సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ కి తెలంగాణ మున్సిపల్ డైరెక్టర్ (సిడిఎంఏ) అవార్డును ప్రధానం చేశారు

## నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ యువ నాయకులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్‌నారాయణఖేడ్ మండలం సంజీవన్ రావు పేట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాండ్ల సాయిలు కుమారుడు మరియు కూతురి నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ భూపాల్, మాజీ ఉపసర్పంచ్ భూమ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు పోచయ్య, నాయకులు నాగారం అంజయ్య, బేగారీ యాదయ్య, జావీద్, శ్రీను తదితరులు ఉన్నారు.

# దేశంలోనే తొలి పాడ్ హోటల్.. ఎక్కడ..? దాని ప్రత్యేకతలేంటో తెలుసా?



న్యూఢిల్లీ రైల్వే మెట్రో స్టేషన్‌లో పాడ్ హోటల్ సౌకర్యం ప్రారంభమైంది. ఇక్కడ కొంత సమయం పాటు లేదంటే రోజంతా విశ్రాంతి తీసుకోవచ్చు అతి తక్కువ ఛార్జీలతో అత్యాధునిక వసతులతో అందుబాటులోకి తీసుకువచ్చారు. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్, మెట్రో స్టేషన్‌కు వచ్చే ప్రయాణీకులకు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ నుండి ఇది ఒక ప్రత్యేక బహుమతి.%దేశంలోనే తొలి పాడ్ హోటల్ ఢిల్లీలో ప్రారంభమైంది. గంటల తరబడి ప్రయాణం రైలులో మాత్రమే చేయవచ్చు. కానీ చాలాసార్లు రైలు ఆలస్యం కావడం వల్ల, రైల్వే స్టేషన్‌లో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. అటువంటి పరిస్థితిలో, న్యూఢిల్లీ రైల్వే స్టేషన్, మెట్రో స్టేషన్‌కు వచ్చే ప్రయాణీకులకు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ నుండి ఇది ఒక ప్రత్యేక బహుమతి.

ఇప్పుడు అలాంటి వ్యక్తులు విశ్రాంతి కోసం పాడ్ స్టేషన్‌కు వచ్చి కొన్ని గంటలు లేదా కొన్ని రోజులు కూడా విశ్రాంతి తీసుకోవచ్చు. దీని కోసం వారు చాలా తక్కువ ధర చెల్లించాల్సి ఉంటుంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌కు వచ్చి 4-6 గంటలు విశ్రాంతి తీసుకోవాల్సిన, రైలు కోసం వేచి ఉండాల్సిన లేదంటే రాత్రి సమయం గడపాల్సిన వారికి, ఇది అత్యంత చౌకైన, ఉత్తమమైన వసతి సౌకర్యం.ఇది ఒక రకమైన హోటల్. ఇందులో చిన్న గదులు ఉంటాయి. సాధారణంగా ఒక వ్యక్తి బస చేయడానికి రూపొందించారు. ఈ గదులను పరిమిత స్థలంలో నిర్మించారు. ఇవి నిద్రించడానికి, విశ్రాంతి తీసుకోవడానికి మాత్రమే తయారు చేశారు. ఒక మంచం, చిన్న వార్డ్‌రోబ్ వంటి వస్తువులు అందుబాటులో ఉన్నాయి. తక్కువ బడ్జెట్‌తో ప్రయాణించే వారికి, ఒక రోజు, కొంత సమయం విశ్రాంతి తీసుకోవడానికి ఒక స్థలం అవసరమయ్యే వారికి ఇది సరైనది.

దేశంలోనే తొలి పాడ్ హోటల్

దేశంలోని ఏ మెట్రో స్టేషన్‌లోనైనా ఇలాంటి సౌకర్యం ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి. న్యూఢిల్లీ రైల్వే మెట్రో స్టేషన్ పైన ఉన్న మొదటి అంతస్తులో నిర్మించారు. ఈ పాడ్ హోటల్ చాలా విలాసవంతమైన రీతిలో నిర్మించడం జరిగింది. ఒక గదిలో 6 నుండి 12 డార్మిటరీ పడకలు ఉంటాయి. వాటిపై సౌకర్యవంతమైన మందపాటి పరుపులు ఉంటాయి. ఇది కాకుండా, క్లీన్ షీట్లు, దుప్పట్లు, దిండ్లు అందిస్తారు. దీనితో పాటు, గోప్యతను కాపాడుకోవడానికి అన్ని పడకల వెలుపల అందమైన కర్టెన్లు కూడా ఏర్పాటు చేశారు. గదిలో లైట్, ఫ్యాన్‌తో పాటు ఏసీ సౌకర్యం కల్పించారు. ఇంటర్నెట్ కోసం వైఫై సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు.

పురుషులు, మహిళలకు వేర్వేరు వసతి గృహాలు నిర్మించారు. అంతేకాకుండా, శుభ్రమైన మరుగుదొడ్ల కోసం ఏర్పాట్లు కూడా జరిగాయి. ఇక్కడ బస చేసిన తర్వాత ప్రయాణీకులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. వినోదం కోసం వివిధ ఆటలు ఆడటానికి ఏర్పాట్లు చేశారు. క్రికెట్ మ్యాచ్‌లు లేదా సినిమాలు చూడటానికి ప్రొజెక్టర్ కూడా అందించారు. ప్రజలు లాంజ్ ప్రాంతంలో మినీ థియేటర్, పూల్ టేబుల్, ఫుట్‌బాల్ టేబుల్, వివిధ బోర్డ్ గేమ్‌ల సౌకర్యాన్ని కూడా పొందుతారు.

ఇక్కడి ఛార్జీల విషయానికి వస్తే, ప్రయాణీకులు రూ.400 చెల్లిస్తే ఆరు గంటలు, రూ.600కి రోజంతా పాడ్ హోటల్‌లో బస చేయవచ్చు. ఈ సౌకర్యం దేశవ్యాప్తంగా ఢిల్లీకి వచ్చే ప్రజలకు, ముఖ్యంగా కొంత పని కోసం ఇక్కడికి వచ్చి కొంతకాలం తర్వాత తిరిగి వెళ్లాల్సిన వారికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. కొంతకాలం ఇక్కడే ఉండగలరు. ఇక్కడ ఆగి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో రైలు కోసం వేచి ఉండవచ్చు. విమానాశ్రయానికి వెళ్లాల్సి వస్తే, న్యూఢిల్లీ మెట్రో స్టేషన్ నుండి విమానాశ్రయ లైన్‌ను తీసుకోవచ్చు.

బుక్ చేసుకోండి ఇలా..!

ఈ సౌకర్యం న్యూఢిల్లీ మెట్రో స్టేషన్‌లో ఇప్పుడే ప్రారంభించారు. ప్రస్తుతం, ఇది 180 మందికి వసతి కల్పిస్తుంది. మిగిలిన గదులు జూన్ నాటికి సిద్ధం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. అప్పుడు ఇందులో 400 మందికి వసతి ఉంటుంది. %దీశీశీఎఅస్ర.షశీఎ, మీఎవవీఎతీఅజూ, ఎశీర్‌వశ్రీషశీతీశ్రీఎ, ‌ాస్త్రశీఋ% వంటి ఆన్‌లైన్ హోటల్ బుకింగ్ యాప్‌ల ద్వారా దీనిని బుక్ చేసుకోవచ్చు. ఈ మెట్రో స్టేషన్ కూడా ప్రత్యేకమైనది. ఎందుకంటే ఇక్కడ ఎల్లో, ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ లైన్లకు ఇంటర్‌చేంజ్ ఉంది.

## దశాబ్దాలుగా ఆ డ్యామ్ చుట్టూ ఎన్నో వివాదాలు.. ఈసారి ఎంపురాన్ సినిమా ఎందుకు టార్గెట్ అయ్యిందంటే..




ఎంపురాన్.. లూసిఫర్2 సినిమా ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.. ఆ సినిమాలోని కొన్ని సీన్లు రచ్చకు దారితీయడంతోపాటు డ్యామ్ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది.. అసలేంటి ఆ డ్యామ్ కథ.. ఎందుకు మరోసారి చర్చనీయాంశంగా మారింది.. అనే వివరాలను పరిశీలిస్తే.. కేరళలో డ్యామ్ నిర్మాణం జరిగింది.. దాని అవసరం మాత్రం తమిళనాడుది.%ఎంపురాన్.. లూసిఫర్2 సినిమా ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.. ఆ సినిమాలోని కొన్ని సీన్లు రచ్చకు దారితీయడంతోపాటు డ్యామ్ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది.. అసలేంటి ఆ డ్యామ్ కథ.. ఎందుకు మరోసారి చర్చనీయాంశంగా మారింది.. అనే వివరాలను పరిశీలిస్తే.. కేరళలో డ్యామ్ నిర్మాణం జరిగింది.. దాని అవసరం మాత్రం తమిళనాడుది.. అందుకే నిర్వహణ మొత్తం తమిళనాడు ప్రభుత్వమే చూస్తోంది.. 1895లో ఇడ్డిక్కి జిల్లాలో తేక్కడై ప్రాంతంలో ముల్లైపెరియార్ డ్యామ్ నిర్మాణం జరిగింది. బ్రిటిష్ పాలకుల హయాంలో జరిగిన ఈ నిర్మాణానికి 999 సంవత్సరాల లీజుతో ఒప్పందం కుదిరింది.. అయితే ఇప్పుడు ఈ డ్యామ్ కారణంగా మోహన్ లాల్ నటించిన లూసిఫర్ సీక్వెల్ ఎంపురాన్ వివాదాల్లో చిక్కుకోవడానికి కారణం ఏమిటన్నది ఒకసారి చూద్దాం..

డ్యామ్ నిర్మాణం, నిర్వహణ విషయాన్ని ఓసారి పరిశీలిస్తే.. తమిళనాడు అవసరాల నిమిత్తం కేరళలో నిర్మించిన ఈ ముల్లైపెరియార్ డ్యామ్ సాధారణంగా మనం చూసిన రిజర్వాయర్లలో గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసే విధంగా కాకుండా డ్యామ్ లో ఓ నిర్ణీత ఎత్తుకు నీరు నిండిన తర్వాత డ్యామ్ ఎగువ వైపు నుంచి ఫ్లో ద్వారా యూ టర్న్ పద్దతిలో నీరు తమిళనాడుకు చేరుతుంది.. డ్యామ్ నీటి నిల్వ కెపాసిటీ 156 టీఎంసీలు అయితే1979లో ఈ ప్రాంతంలో భూకంపం కారణంగా డ్యామ్‌లో స్వల్పంగా పగుళ్లు ఏర్పడ్డాయి.. దీంతో నీటి నిల్వ సామర్థ్యాన్ని తగ్గించేశారు.. అలాగే 145 టీఎంసీల సామర్థ్యం దాటితే బ్యాక్ వాటర్ కారణంగా కేరళలోని ఇడ్డిక్కి జిల్లాలోని చాలా ప్రాంతాలు ఎఫెక్ట్ అవుతుంటాయి.. ఈ క్రమంలో డ్యామ్ లో నీటి సామర్థ్యాన్ని కేరళ ప్రభుత్వం పెంచకుండా ఉండేలా చూసింది.. అయితే తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం దీనిపై కోర్టును ఆశ్రయించి సుప్రీం ఆదేశాలతో తిరిగి పూర్తి సామర్థ్యంతో ఉండేలా ఆదేశాలు పొందింది..

అయితే కేరళ ప్రభుత్వం మాత్రం 145 మాత్రమే అనుమతిస్తోంది.. డ్యామ్ నిర్మాణం జరిగి 130 సంవత్సరాలు కావడం అలాగే గతంలో భూకంపం కారణంగా స్వల్పంగా పగుళ్లు ఏర్పడడం డ్యాం ప్రతిష్టతపై పలువురు అనుమానాలు వ్యక్తం చేయడంతో బ్యాంకు కూలిపోతుందన్న వాదనలను కేరళలో చాలామంది లేవనెత్తారు.. అదే జరిగితే కేరళలోని ఇడికి ప్రాంతంలో వందల గ్రామాలు నేటి ప్రవాహంలో కొట్టుకుపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ పలు సందర్భాల్లో నిరసనలు కూడా జరిగాయి.. అయితే డ్యాం పున:ర్నిర్మాణం జరిగితే గత ఒప్పందం ప్రకారం.. నీటి సామర్థ్యం మరింత తగ్గించాలని కేరళ ప్రభుత్వం చూస్తోందని అదే జరిగితే తమిళనాడుకు అన్యాయం జరుగుతుందని ఇక్కడి రైతులు రాజకీయ పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వస్తున్నాయి..

ప్రస్తుతం మోహన్ లాల్ నటించిన లూసిఫర్ సినిమా సీక్వెల్ ఏంపురాన్‌లో ముల్లై పెరియార్ డ్యాం ప్రస్తావన ఉండడం డ్యామ్ నిర్మాణం జరగాలని సినిమాలో కొన్ని సీన్లు ఉండడంతో మళ్లీ తమిళనాడుకు అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని తమిళనాడులోని పలు రాజకీయ పార్టీలు రైతు సంఘాలు ఆందోళనకు దిగాయి.. మోహన్‌లాల్ టార్గెట్‌గా నిరసనలు చేపడుతున్నారు.. అలాగే సినిమా నిర్మాణ సంస్థ అయిన గోకులం సంస్థ కార్యాలయాలు టార్గెట్ చేస్తూ హెచ్చరికలు జారీ చేశారు.. ముల్లై పెరియార్ డ్యాం నిర్వహణ కార్యాలయాన్ని ముట్టడించి రైతులు ఆందోళనకు దిగారు.. శతాబ్దం క్రితం నిర్మాణమైన ఈ ముళ్ళై పెరియార్ రిజర్వాయర్ కేంద్రంగా దశాబ్దాలుగా రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు నడుస్తోంది.. అయితే.. వివాదం కాస్త సద్దుమణిగింది అనుకుంటుండగా ఈ సినిమా కారణంగా మరోసారి రచ్చ మొదలైంది.. సినిమా ప్రదర్శన కాకుండా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును ప్రజాసంఘాలు ఆశ్రయించగా సెన్సార్ సర్టిఫికెట్ వచ్చిన సినిమాను నిలుపుదల చేయలేమని కోర్టు పేర్కొంది.. దీంతో పలువురు ఎంపురాన్ సినిమాని రీసెన్సార్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## సముద్రంలో కాస్త తేడాగా కనిపించిన నౌక.. నేవీ అధికారులు వెళ్లి చెక్ చేయగా..




పశ్చిమ హిందూ మహాసముద్రంలో ఓ నౌక అనుమానాస్పదంగా కనిపించింది..దీంతో వెంటనే.. భారత నావికాదళం రంగంలోకి దిగింది.. అసలేం జరుగుతోంది.. ఆ నౌకలో ఏమున్నాయ్.. ఎవరు ప్రయాణిస్తున్నారు.. ఇవన్నీ తెలుసుకునేందుకు భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ %×చీ% తర్కాష్ కమాండోలు ఆపరేషన్‌ను ప్రారంభించాయి.. నౌకను ఆధీనంలోకి తీసుకోని తనిఖీ చేయగా..పశ్చిమ హిందూ మహాసముద్రంలో ఓ నౌక అనుమానాస్పదంగా కనిపించింది..దీంతో వెంటనే.. భారత నావికాదళం రంగంలోకి దిగింది.. అసలేం జరుగుతోంది.. ఆ నౌకలో ఏమున్నాయ్.. ఎవరు ప్రయాణిస్తున్నారు.. ఇవన్నీ తెలుసుకునేందుకు భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ %×చీ% తర్కాష్ కమాండోలు ఆపరేషన్‌ను ప్రారంభించాయి.. నౌకను ఆధీనంలోకి తీసుకోని తనిఖీ చేయగా.. భారీగా డ్రగ్స్ పట్టుబడటంతోపాటు.. దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి.. భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ %×చీ% తర్కాష్ పశ్చిమ హిందూ మహాసముద్రంలో 2,500 కిలోలకు పైగా మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు బుధవారం తెలిపారు. మార్చి 31న కొన్ని నౌకల అనుమానాస్పద కదలికలపై నావికాదళానికి సమాచారం అందిన తర్వాత మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకునేందుకు ఆపరేషన్ ప్రారంభించినట్లు వారు తెలిపారు. సమీపంలోని అన్ని అనుమానాస్పద నౌకలను క్రమపద్ధతిలో తనిఖీలు చేశారు. %ూ8×% మెరైన్ నిఘా విమానం, ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌తో సమన్వయంతో చేసిన ప్రయత్నాల కారణంగా.. %×చీ% తార్కాష్ ఒక అనుమానిత నౌకను అడ్డుకుని తనిఖీలు చేపట్టగా.. ఈ గుట్టు బటయపడినట్లు నేవీ ప్రతినిధి తెలిపారు.

అదనంగా, అనుమానాస్పద నౌక కార్యకలాపాలను పర్యవేక్షించడానికి, ఆ ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇతర నౌకలను గుర్తించడానికి ఓడ తన సమగ్ర హెలికాప్టర్‌ను ప్రయోగించిందని ఆయన చెప్పారు. 2,500 కిలోల మాదకద్రవ్యాలను భారత నావికాదళం స్వాధీనం చేసుకుంది.. మార్చి 31న కొన్ని నౌకల అనుమానాస్పద కదలికలపై నావికాదళానికి సమాచారం అందిన తర్వాత మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకునేందుకు ఆపరేషన్ ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.

మెరైన్ కమాండోలతో కలిసి ఒక స్పెషలిస్ట్ బోర్డింగ్ బృందం అనుమానిత నౌకలోకి ప్రవేశించి, క్షుణ్ణంగా తనిఖీ చేసి, వివిధ సీలు చేసిన ప్యాకెట్లను కనుగొన్నట్లు అధికారి తెలిపారు. తదుపరి సోదాలు, విచారణలో నౌకలోని వివిధ కార్గో హోల్డ్‌లు, కంపార్ట్‌మెంట్లలో నిల్వ చేయబడిన 2,500 కిలోలకు పైగా మాదకద్రవ్యాలు (2,386 కిలోల హాషీష్, 121 కిలోల హెరాయిన్‌తో సహా) బయటపడినట్లు ఆయన చెప్పారు.

ˇముద్ర భద్రతా కార్యకలాపాల కోసం పశ్చిమ హిందూ మహాసముద్రంలో ఈ ఏడాది జనవరిలో ఐఎన్ఎస్ తర్కాష్‌ను మోహరించిన సంగతి తెలిసిందే. ఇటీవల సముద్రంలో భారత నావికా దళం, తీర భద్రతా దళాలు డ్రగ్స్‌పై జరిపిన దాడుల్లో ఇది తాజాదని అధికారులు తెలిపారు.

## వామ్మో.. చూయింగ్ గమ్ తింటే ఇంత డేంజరా? బయటపడ్డ భయంకర నిజాలు



చూయింగ్ గమ్‌లో మైక్రోప్లాస్టిక్స్ ఉండటం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తాజా పరిశోధనలు వెల్లడించాయి. ప్రతి గ్రాము గమ్‌లో వందల మైక్రోప్లాస్టిక్ కణాలు ఉంటాయని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఇవి నాడీ వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయి. కొన్ని బ్రాండ్లలో మైక్రోప్లాస్టిక్స్ స్థాయి ఎక్కువగా ఉంది. కాబట్టి, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం చూయింగ్ గమ్ వినియోగాన్ని తగ్గించడం మంచిది.%చూయింగ్ గమ్ ను చాలా మంది నములుతూ ఉంటారు. చిన్న పిల్లలు కూడా చూయింగ్ గమ్ కావాలంటూ మారం చేస్తారు. కొంత మంది పెద్ద వాళ్లకు కూడా చూయింగ్ గమ్ తినడం ఒక అలవాటుగా మారుతుంది. ఊరికే సరదాగా నములుతూ ఉంటారు. ఇలా చూయింగ్ గమ్ నమలడం అలవాటు ఉన్న వాళ్ల ఈ విషయం కచ్చితంగా తెలుసుకోవాలి. చూయింగ్ గమ్ తినే వాళ్లు ప్లాస్టిక్‌ను తింటున్నట్లే అంటున్నారు నిపుణులు. లాస్ ఏంజిల్స్‌లోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం ఇటీవల చేసిన పరిశోధన ప్రకారం.. చూయింగ్ గమ్ నమలడం వల్ల, మీరు తెలియకుండానే కొన్ని వేల మైక్రో ప్లాస్టిక్ ముక్కలను మింగుతున్నట్లు తేలింది. ఈ మైక్రోప్లాస్టిక్‌లు మీ నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి.సాధారణంగా చూయింగ్ గమ్‌ను చెట్టు రసం నుంచి తయారు చేస్తారు. అవి చాలా సురక్షితం. కానీ, కొన్ని కంపెనీలు తయారు చేస్తున్న చూయింగ్ గమ్‌లో మైక్రో ప్లాస్టిక్ ఉన్నట్లు శాస్త్రవేత్తలు కనిపెట్టారు. నేడు చాలా చూయింగ్ గమ్‌లలో ప్లాస్టిక్ సంచులు, జిగురులలో తరచుగా ఉపయోగించే పాలిథిలిన్, పాలీ వినైల్ అసిటేట్ వంటి సింథటిక్ పాలిమర్‌లు ఉంటున్నాయి. ఇలాంటి చూయింగ్ గమ్‌లను నమిలినప్పుడు వేలాది చిన్న ప్లాస్టిక్ కణాలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇదే విషయాన్ని గురుగ్రామ్‌లోని ఆర్టెమిస్ హాస్పిటల్‌లోని న్యూరోసర్జరీ అండ్ సైబర్‌నైఫ్ డైరెక్టర్ డాక్టర్ ఆదిత్య గుప్తా కూడా చెప్పారు. ఈ సమయంలో గమ్‌లోని మైక్రోప్లాస్టిక్‌లపై అధ్యయనాలు తక్కువగా ఉన్నప్పటికీ, మైక్రోప్లాస్టిక్‌కు గురయ్యే ఇతర వనరుల అధ్యయనాలు మెదడు ఆరోగ్యం ప్రమాదంలో ఉండవచ్చని అధ్యాయనలు సూచిస్తున్నాయి.మైక్రోప్లాస్టిక్ కణాలు పేగు లైనింగ్ వంటి జీవసంబంధమైన అడ్డంకులను, కొన్ని సందర్భాల్లో రక్తం, మెదడుకు హాని చేస్తాయంట. నాడీ వ్యవస్థపై మరింత తీవ్రమైన ప్రభావం చూపుతాయని నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం వెల్లడైన అధ్యయనంలో, ప్రతి గ్రాము గమ్ నుండి 100 మైక్రోప్లాస్టిక్‌లు విడుదలవుతున్నాయని తేలింది.

# కోల్‌కతా నైట్‌రైడర్స్ ఘన విజయం












ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) వరుస ఓటముల పరంపర కొనసాగుతున్నది. సొంత గడ్డపై రాజస్థాన్‌పై విజయం తర్వాత హైదరాబాద్ వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓటమివైపు నిలిచింది. డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 120 పరుగులకే కుప్పకూలింది. ట్రావిస్ హెడ్, అభిషేక్‌శర్మ, ఇషాన్‌కిషన్ సింగిల్ డిజిట్ స్కోర్లకే పెవిలియన్ చేరారు. తొలుత వెంకటేశ్ అయ్యర్, రఘువంశీ అర్ధసెంచరీలతో 200 స్కోరు అందుకున్న కోల్‌కతా..సమిష్టి ప్రదర్శనతో రైజర్స్‌ను కట్టడి చేసింది.కోల్‌కతా: నిరుటి సీజన్ టైటిల్ పోరు ప్రత్యర్థులు సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య మ్యాచ్ పూర్తి ఏకపక్షంగా సాగింది. గురువారం చారిత్రక ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా 80 పరుగుల తేడాతో హైదరాబాద్‌పై ఘన విజయం సాధించింది. కేకేఆర్ నిర్దేశించిన 201 పరుగుల లక్ష్యఛేదనలో రైజర్స్ 16.4 ఓవర్లలో 120 పరుగులకు కుప్పకూలింది. క్లాసెన్(33), కమిందు మెండిస్(27) మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. వైభవ్ ఆరోరా(3/29), వరుణ్ చక్రవర్తి(3/22) మూడేసి వికెట్లతో విజృంభించారు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన కేకేఆర్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. వెంకటేశ్ అయ్యర్(29 బంతుల్లో 60, 7ఫోర్లు, 3సిక్స్‌లు), రఘువంశీ(32 బంతుల్లో 50, 5ఫోర్లు, 2సిక్స్‌లు) అర్ధసెంచరీలతో అదరగొట్టారు. మెండిస్(1/4), అన్సారీ(1/25) ఒక్కో వికెట్ తీశారు. హైదరాబాద్ ఇన్నింగ్స్‌లో తొమ్మిది మంది బ్యాటర్లు క్యాచ్‌ల ద్వారా పెవిలియన్ చేరారు. వైభవ్ అరోరాకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

టాస్ గెలిచిన హైదరాబాద్ కెప్టెన్..కోల్‌కతాను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ రైజర్స్ బౌలర్లు 16 పరుగులకే కోల్‌కతా ఓపెనర్లు డికాక్(1), నరైన్(7) ఔట్ చేసి మెరుగైన శుభారంభం అందజేశారు. అయితే రఘువంశీ, కెప్టెన్ రహానే(38) ఇన్నింగ్స్‌ను గాడిలో పడేశారు. ముఖ్యంగా రఘువంశీ సాధికారిక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలో మరో ఎండ్‌లో రహానే చక్కని సహకారం అందించాడు. రహానేను అన్సారీ ఔట్ చేయడంతో మూడో వికెట్‌కు 81 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. రఘువంశీ కూడా వెంటనే ఔట్ కావడంతో కోల్‌కతా ఇన్నింగ్స్ కుదుపునకు లోనైంది. ఈ తరుణంలో రింకూసింగ్(32 నాటౌట్), అయ్యర్ ఇన్నింగ్స్ స్వరూపాన్ని మార్చారు. వీరిద్దరు రైజర్స్ బౌలర్లను ఉతికి ఆరేస్తూ బౌండరీలతో వీరవిహారం చేశారు. అయ్యర్ దొరికిన బౌలర్‌ను దొరికినట్లు బాదడంతో స్కోరుబోర్డు ఊపందుకుంది. వీరిద్దరి బ్యాటింగ్‌తో ఆఖరి 5 ఓవర్లలో 78 పరుగులు వచ్చాయి.

లక్ష్యఛేదనలో హైదరాబాద్‌కు ఏమాత్రం కలిసిరాలేదు. భారీ ఆశలు పెట్టుకున్న హెడ్, అభిషేక్ మరోమారు నిరాశపరిచారు. హెడ్‌ను వైభవ్ ఔట్ చేస్తే..అభిషేక్‌ను హర్షిత్ రానా సాగనంపాడు. దీంతో 9 పరుగులకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. తొలి మ్యాచ్‌లో సెంచరీ మినహాయిస్తే పెద్దగా ఆకట్టుకోలేకపోతున్న ఇషాన్ కిషన్ మరోమారు సింగిల్ డిజిట్ స్కోర్‌కు పరిమితమయ్యాడు. వైభవ్ బౌలింగ్‌లో రహానే సూపర్ క్యాచ్ ద్వారా కిషన్ మూడో వికెట్‌గా వెనుదిరిగాడు. నితీశ్‌కుమార్(19), మెండిస్, క్లాసెన్ అంతోఇంతో బ్యాట్లు ఝులిపించినా లాభం లేకపోయింది.

సంక్షిప్త స్కోర్లు

కోల్‌కతా:20 ఓవర్లలో 200/6(అయ్యర్ 60, రఘువంశీ 50, మెండిస్ 1/5, అన్సారీ 1/25),హైదరాబాద్: 16.4 ఓవర్లలో 120 ఆలౌట్(క్లాసెన్ 33, మెండిస్ 27, వరుణ్ 3/22, వైభవ్ 3/29)

## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| పంజాబ్ | 2 | 2 | 0 | 4 | 1.48 |
| ఢిల్లీ | 2 | 2 | 0 | 4 | 1.32 |
| బెంగళూరు | 3 | 2 | 1 | 4 | 1.14 |
| గుజరాత్ | 3 | 2 | 1 | 4 | 0.80 |
| కోల్‌కతా | 4 | 2 | 2 | 4 | 0.07 |
| ముంబై | 3 | 1 | 2 | 2 | 0.30 |
| లక్నో | 3 | 1 | 2 | 2 | -0.15 |
| చెన్నై | 3 | 1 | 2 | 2 | -0.77 |
| రాజస్థాన్ | 3 | 1 | 2 | 2 | -1.11 |
| హైదరాబాద్ | 4 | 1 | 3 | 2 | -1.61 |

నోట్: జ- జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్






# ట్రంప్ విధించిన టారిఫ్‌లతో భారత్‌లో ‘మేన్యుఫాక్చరింగ్’ బూమ్ వస్తుందా?

అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు ప్రపంచ వాణిజ్యాన్ని కుదిపేశాయి. కానీ, ఇలాంటి పరిస్థితులు తరచుగా అవకాశాలను సృష్టిస్తాయి.ఏప్రిల్ 9 నుంచి భారత ఉత్పత్తులపై అమెరికా 27 శాతం సుంకం విధించనుంది. ట్రంప్ పేర్కొన్న టారిఫ్ చార్ట్‌లో భారత్‌కు విధించిన సుంకం 26 శాతంగా ఉండగా, అధికారిక ఉత్తర్వుల్లో మాత్రం 27 శాతంగా పేర్కొన్నారు. మిగతా దేశాలకు కూడా ఇలాంటి వ్యత్యాసం కనిపించింది.తాజాగా టారిఫ్‌లను పెంచడానికి ముందు, ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య భాగస్వాములతో పోల్చి చూస్తే అమెరికా విధించే సగటు సుంకం 3.3 శాతం మాత్రమే ఉందని వైట్ హౌస్ తెలిపింది.ప్రపంచవ్యాప్తంగా ఇదే అత్యల్పమని, భారత్ కూడా 17 శాతం సగటు పన్ను వసూలు చేస్తుందని పేర్కొంది.అయితే, చైనా (54 శాతం), వియత్నాం (46 శాతం), థాయిలాండ్ (36 శాతం), బంగ్లాదేశ్ (37 శాతం)లపై అమెరికా అధిక టారిఫ్‌లు విధించడంతో భారత్‌కు టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్, మెషినరీ రంగాల్లో అవకాశం అందివచ్చిందని దిల్లీకి చెందిన థింక్ టాంక్ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) అభిప్రాయపడింది.చైనా, బంగ్లాదేశ్ ఎగుమతులపై విధించిన అధిక టారిఫ్‌లు, అమెరికా మార్కెట్‌లో భారత టైక్స్‌సెమీకండక్టర్లలో తైవాన్ అగ్రగామిగా ఉంది. భారత్ ఒకవేళ మౌలిక సదుపాయాలు, పాలసీ విధానాలను బలోపేతం చేస్తే ప్యాకేజింగ్, టెస్టింగ్, లోయర్ ఎండ్ చిప్ తయారీలో అడుగుపెట్టొచ్చు.తైవాన్‌పై విధించిన 32 శాతం టారిఫ్‌ల కారణంగా సరఫరా గొలుసులో వచ్చే పాక్షిక మార్పు కూడా భారత్‌కు అనుకూలంగా పనిచేయొచ్చు.

మెషీనరీ, ఆటోమొబైల్, ఆటబొమ్మల రంగాల్లో చైనా, థాయిలాండ్‌లదే ఆధిపత్యం. ఇప్పుడు టారిఫ్‌లకు అనుగుణంగా ఈ రంగాల్లో ఆధిపత్య మార్పులు వచ్చే అవకాశం ఉంది.కాబట్టి భారత్ పెట్టుబడులను ఆకర్షించడం, ఉత్పత్తి స్థాయిని పెంచడం, అమెరికా ఎగుమతులను ప్రోత్సహించడం వంటివి చేస్తే తాజా పరిస్థితుల ద్వారా లబ్ధి పొందే అవకాశం ఉందని జీటీఆర్ఐ పేర్కొంది.కానీ, భారత్ ఈ అవకాశాలను అందిపుచ్చుకోగలదా?గ్లోబల్ వాల్యూ చైన్‌పై ఆధారపడే దేశాల ఖర్చును అధిక టారిఫ్‌లు పెంచాయి. అంతర్జాతీయ మార్కెట్లలో భారత్ పోటీపడే సామర్థ్యాన్ని దెబ్బతీశాయి.

సేవల ఆధారిత ఎగుమతులు పెరుగుతున్నప్పటికీ భారత్, గణనీయ వాణిజ్య లోటును ఎదుర్కొంటోంది. పపంచ ఎగుమతుల్లో భారత వాటా 1.5 శాతం మాత్రమే.భారత్ ఒక ‘టారిఫ్ కింగ్’ అని, వాణిజ్య సంబంధాల విషయంలో ‘పెద్ద దుర్వినియోగదారు’ అని ట్రంప్ పదే పదే ఒక ముద్ర వేశారు.తాజాగా కొత్త టారిఫ్‌లతో భారత ఎగుమతుల విషయంలో కొత్త భయాలు నెలకొన్నాయి.ట్రంప్ సుంకాలతో భారత్‌లో ఏయే వస్తువుల ధరలు పెరుగుతాయి, ఏవి తగ్గుతాయి?“ఓవరాల్‌గా అమెరికా రక్షణాత్మక టారిఫ్ వ్యవస్థ, ప్రపంచ సరఫరా గొలుసు పునర్వ్యవస్థీకరణ నుంచి భారత్ లాభం పొందడానికి ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది” అని జీటీఆర్ఐకి చెందిన అజయ్ శ్రీవాస్తవ అభిప్రాయపడ్డారు.

“అయితే, ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవడానికి భారత్ కచ్చితంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (సులభతర వాణిజ్యం) పెంచుకోవాలి. లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాల్లో పెట్టుబడి పెట్టాలి. విధానాల్లో స్థిరత్వం పాటించాలి. ఒకవేళ భారత్ ఇలా చేయడంలో సఫలమైతే రాబోయే కాలంలో ఒక ప్రధాన గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్, ఎక్స్‌పోర్ట్ హబ్‌గా అవతరించేందుకు ఒక మంచి స్థితిలో నిలుస్తుంది” అని అజయ్ అన్నారు.అయితే ఇది చెప్పడం సులువు, చేయడం కష్టం. మలేసియా, ఇండోనేసియా వంటి దేశాలు భారత్ కంటే మెరుగైన స్థితిలో ఉన్నాయని దిల్లీకి చెందిన థింక్ టాంక్ కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్‌మెంట్ వాణిజ్య నిపుణుడు బిశ్వజిత్ ధర్ ఎత్తిచూపారు.

%“బంగ్లాదేశ్ అధిక టారిఫ్‌లు ఎదుర్కొంటున్నందున ఇప్పుడు మనం వస్త్ర రంగంలో గతంలో కోల్పోయిన స్థానాన్ని తిరిగి పొందవచ్చేమో. కానీ, వాస్తవం ఏంటంటే మనం వస్త్ర రంగాన్ని ఒక ఎదుగుదల లేని క్షీణిస్తున్న రంగంగా భావించి పెట్టుబడులు పెట్టడంలో విఫలమయ్యాం. నిజం చెప్పాలంటే సామర్థ్యాన్ని పెంచుకోకుండా, ఈ టారిఫ్ మార్పుల నుంచి మనం ఎలా లాభం పొందగలం?” అని బిశ్వజిత్ ప్రశ్నించారు.

భారత్ ఫిబ్రవరి నుంచి ట్రంప్ మనసు గెల్చుకోవడానికి అనేక ప్రయత్నాలు చేసింది. అందులో భాగంగానే అమెరికా ఎనర్జీ దిగుమతులపై హామీ ఇవ్వడం, ఎఫ్-35 ఫైటర్ జెట్ ఒప్పందాలు, 6 శాతం డిజిటల్ యాడ్ ట్యాక్స్‌ను రద్దు చేయడం, బోర్బన్ విస్కీ టారిఫ్‌లను 150 శాతం నుంచి 100 శాతానికి తగ్గించడం, విలాసవంతమైన కార్లు, సోలార్ సెల్స్‌పై పన్నులను తగ్గించడం సహా చాలా ప్రయత్నాలు చేసింది.“భారత్ ఆందోళన చెందాలి. కానీ, ఒక ఆశ ఉంది. అదేంటంటే, ఇప్పుడు రెండు దేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు, రెసిప్రోకల్ టారిఫ్ నుంచి భారత్‌ను కాపాడతాయేమో చూడాలి. ఇప్పుడు ఈ సుంకాలను ఎదుర్కోవడం చాలా తీవ్రమైన ఎదురుదెబ్బ” అని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్‌లో సెంటర్ ఫర్ డబ్ల్యూటీవో స్టడీస్ మాజీ హెడ్ అభిజిత్ దాస్ అన్నారు.డం భారత జనరిక్ ఔషధ తయారీదారులకు పెద్ద ఉపశమనం. ఇది భారత్‌కు సానుకూలాంశం.అమెరికాలో వాడే జనరిక్ మందుల్లో దాదాపు సగం భారత్ నుంచి ఎగుమతి అవుతాయి. తక్కువ ధర ఉండే జనరిక్ ఔషధాలే అమెరికాలో ప్రిస్క్రిప్షన్లలో 90 శాతం వరకు ఉంటాయి.అయితే ఎలక్ట్రానిక్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తులు, మెరైన్ ఉత్పత్తులు వంటి కీలక రంగాల్లో ఎగుమతులు దెబ్బతింటాయి. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ రంగం ఇబ్బందులు ఎదుర్కొంటుంది. స్థానిక తయారీని ప్రోత్సహించడానికి ‘ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్స్ (పీఐఎల్)’ పథకాల ద్వారా ఈ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టారు.“నా ఆందోళనంతా మన ఎగుమతిదారుల సామర్థ్యం మీదే. చాలామంది చిన్న తరహా తయారీదారులు 27 శాతం సుంకాలను ఎదుర్కోవడంలో ఇబ్బందులు పడతారు. ఇదే వారిని పోటీలో లేకుండా చేస్తుంది. లాజిస్టిక్స్ వ్యయం



ఎక్కువగా ఉండటం, వ్యాపార ఖర్చులు పెరగడం, వాణిజ్య మౌలిక సదుపాయాల క్షీణత వంటివి ఈ సవాలును మరింత పెంచుతాయి. ఒక పెద్ద ప్రతికూలతతో మనం మొదలుపెడుతున్నాం” అని ధర్ అన్నారు. %ఈ టారిఫ్‌లను భారత్‌తో వాణిజ్య చర్చల్లో ట్రంప్ వాడే బేరసారాల చిప్‌గా చాలామంది భావిస్తున్నారు. భారత వాణిజ్య పాలసీలపై అమెరికాకు ఉన్న చిరాకును తాజా యూఎస్ ట్రేడ్ రిప్రెజెంటేటివ్ రిపోర్ట్ బయటపెట్టింది.

సోమవారం విడుదలైన ఈ రిపోర్టు డెయిరీ, పోర్క్, చేపల దిగుమతుల్లో భారత్ పాటించే కఠిన నిబంధనలను విమర్శించింది. జన్యుపరంగా మార్పులు చేసిన ఉత్పత్తులకు సంబంధించి భారత్ ఆమోద ప్రక్రియ నిదానంగా ఉంటుందని విమర్శించింది. స్టెంట్లు, ఇంప్లాంట్లపై ధరలను కూడా ఇది విమర్శిస్తోంది. ఈ రిపోర్టు ఇంకా చాలా అంశాలను ప్రస్తావించింది.

వియత్నాం, చైనాలపై ఆధిక్యం సాధించడం రాత్రికిరాత్రే జరగదని ధర్ అన్నారు. అవకాశాలను సృష్టించడం, పోటీతత్వాన్ని బలపరచడం వంటివి సమయం తీసుకుంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ టారిఫ్‌ల ప్రకటన తర్వాత ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల నాయకులు ఆయన్ను విమర్శిస్తున్నారు.ఆటోమొబైల్స్‌పై ట్రంప్ 25 శాతం టారిఫ్ విధించారు. ఇకనుంచి అమెరికాకు వాహనాలను ఎగుమతి చేసే ఏ దేశమైనా 25 శాతం సుంకం చెల్లించాల్సి ఉంటుంది.

వీటితోపాటు కొన్ని ఉత్పత్తులపై భారీగా సుంకాలు చెల్లించాల్సిఉంది.అయితే, ట్రంప్ సుంకాల నుంచి తప్పించిన రంగాలు కూడా కొన్ని ఉన్నాయి.ట్రంప్ కొన్ని ఉత్పత్తులను సుంకాల నుంచి మినహాయించారు. ప్రధానంగా సాధారణ వినియోగం, వ్యూహాత్మక అవసరాలకు సంబంధించిన ఉత్పత్తులను మినహాయించారు.

ఈ మినహాయింపులతో భారత్ ప్రయోజనం పొందనుంది.ముఖ్యంగా ఫార్మా పరిశ్రమను సుంకాల నుంచి మినహాయించింది. మేరకు వైట్‌హౌస్ ఈ మినహాయింపుల జాబితా విడుదల చేసింది.భారతదేశం నుంచి అమెరికాకు ఎగుమతి చేసే జనరిక్ ఔషధాలను టారిఫ్‌ల నుంచి మినహాయించారు.భారత్ జనరిక్ ఔషధ పరిశ్రమ అమెరికా మార్కెట్‌పై ఎక్కువగా ఆధారపడి ఉంధిఫార్మా ఉత్పత్తులపై టారిఫ్‌లు విధిస్తే భారతీయ కంపెనీలకు నష్టం వాటిల్లుతుందనే భయాలు ట్రంప్ ప్రకటనకు ముందు వ్యక్తమయ్యాయి.

భారత్ ఏటా %వి%12.7 బిలియన్ల(సుమారు రూ. లక్ష 8 వేల కోట్ల) విలువైన మందులను అమెరికాకు ఎగుమతి చేస్తుంది. భారత్ నుంచి ఎగుమతయ్యే మందులపై అమెరికాలో ఎలాంటి పన్ను ఉండదు. అయితే, అమెరికా నుంచి దిగుమతి చేసుకునే మందులపై భారత్ 10.91 శాతం టారిఫ్ విధిస్తుంది. దీంతో ఈ రంగంలో ఇక్కడ 10.91 శాతం వాణిజ్య లోటు ఉంది.ట్రంప్ సుంకాల నుంచి కొన్ని నిర్దిష్ట ఔషధాలను మినహాయించారు.ఇన్సులిన్, విటమిన్ ఎ, విటమిన్ బి1, విటమిన్ బి2, విటమిన్ బి5, విటమిన్ బి6, విటమిన్ బి12, విటమిన్ సి, విటమిన్ ఇ, ఫోలిక్ యాసిడ్, నియాసిన్‌కు సంబంధించిన మందులు ఈ మినహాయింపు జాబితాలో ఉన్నాయి.ట్రంప్, రాగి దిగుమతిపై మినహాయింపుతో అమెరికాలో పారిశ్రామిక అవసరాలకు సరఫరాపై ఎలాంటి ప్రభావం పడబోదు.

భారతదేశం అమెరికాకు %వి%1.68 బిలియన్ల (సుమారు రూ. 14 వేల కోట్ల) విలువైన సెమీకండక్టర్లను విక్రయిస్తుంది.ప్రపంచ మార్కెట్లో ఈ రంగంలో భారత్‌కు పెద్దగా ప్రాతినిధ్యం లేకపోయినప్పటికీ ఈ మినహాయింపుల వల్ల భారతీయ కంపెనీలు ప్రయోజనం పొందనున్నాయి.

ఫోటోసెన్సిటివ్ సెమీకండక్టర్ పరికరాలు, ట్రాన్సిస్టర్లు, ఫోటోసెన్సిటివ్ ట్రాన్స్‌డ్యూసర్లు, సెమీకండక్టర్ పరికరాలు, ఎల్ఈడీ వంటి ఉత్పత్తులను సుంకాల నుంచి ట్రంప్ మినహాయింపు ఇచ్చారు.

ఇంధన ఉత్పత్తిలో కీలకమైన కొన్ని ఖనిజాలను దిగుమతి సుంకాల నుంచి ట్రంప్ తప్పించారు.

కొన్ని ఖనిజాలపై సుంకాలు లేవుఅమెరికాలో అందుబాటులో లేని కొన్ని ఖనిజాలను కూడా సుంకాల మినహాయించారు. వాణిజ్య పరిమితులను బ్యాలన్స్ చేయడం లక్ష్యంగా ఈ మినహాయింపులు ఇచ్చారు.టారిఫ్‌లు విధించని ఖనిజాలలో జింక్, ప్లాటినం, పల్లేడియం, రోడియం ఉన్నాయి.

ట్రాన్సిస్టర్లు, పేపర్‌బోర్డ్, ప్రింటెడ్ పుస్తకాలు, ప్రింటెడ్ డిక్షనరీలు, డ్రాయింగ్‌లు, వార్తా పత్రాలు మరియు జర్నల్స్ వంటి ఉత్పత్తులకూ టారిఫ్‌ల నుంచి మినహాయింపులు దక్కాయి.మ్యాప్‌లు, ప్రింటెడ్ చార్ట్‌లు, హైడ్రోగ్రాఫిక్స్, ప్రింట్ అడ్వర్టైజింగ్ ఉత్పత్తులను కూడా సుంకం నుంచి మినహాయించారు.టంప్ వజ్రాలు, ఆభరణాల దిగుమతిపై సుంకాలను ప్రకటించడం, కచ్చితంగా భారత వజ్రాల పరిశ్రమపై ప్రభావం చూపుతుంది.ార్లు, కార్ల ఉపకరణాలుఅమెరికా నుంచి దిగుమతి చేసుకునే కార్లపై భారత్ సుంకాలను విధిస్తుంది. ఇప్పుడు ట్రంప్ భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే కార్లు, వాటి ఉపకరణాలపై సుంకాలను ప్రకటించారు.గతంలోనే ట్రంప్ అమెరికన్ కార్లపై సుంకాల అంశాన్ని లేవనెత్తారు.“భారత్‌కు ఎగుమతయ్యే అమెరికన్ కార్లపై 70% సుంకం ఉంది. దీంతో ఆ కార్లను అమ్మడం దాదాపు అసాధ్యంగా మారింది” అని ఈ ఏడాది ఫిబ్రవరిలో ట్రంప్ ఆరోపించారు.ట్రంప్, సుంకాలు, ఫార్మా, వజ్రాలుఫొటో సోర్స్,%+వీఎ

2023లో భారత్‌కు అమెరికా చేసిన ఎగుమతుల్లో ప్రధానమైన వాటిలో ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులున్నాయి. ముడి చమురు,పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 14 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.రెడీమేడ్ దుస్తులు

అమెరికా నుంచి దిగుమతయ్యే దుస్తులపై భారత్ 24.8 శాతం సుంకాన్ని విధిస్తుంది.భారత్ కూడా అమెరికాకు 4.93 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 42 వేల కోట్ల) విలువైన వస్త్రాలను ఎగుమతి చేస్తుంది.దానిపై సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించారు.భారతీయ టెలికాం పరికరాలు పెద్ద మొత్తంలో అమెరికాకు చేరుతున్నాయి. 2024 సంవత్సరంలో, %వి%6.5 బిలియన్ల (రూ. 55 వేల కోట్ల) విలువైన పరికరాలు అమెరికాకు ఎగమతయ్యాయి.

# భూమిలోని కోర్ వ్యతిరేక దిశలో తిరుగుతోందా, ఏం జరగబోతోంది?

ం భూ అంతర్భాగాన్ని 12 కిలోమీటర్ల వరకు మాత్రమే శాస్త్రవేత్తలు అన్వేషించగలిగారుభూ ఉపరితలం, అంతరిక్షం గురించి అనేక ఏళ్ళుగా పరిశోధనలు జరుగుతున్నాయి. చంద్రుడు, అరుణ గ్రహాలను మానవ ఆవాసాలుగా చేసుకునే సాంకేతికను అందిపుచ్చుకుంటున్న తరుణంలో కూడా భూమి కోర్ (కేంద్రం) భాగం సైన్స్‌కు అంతుపట్టని రహస్యంగానే మిగిలిపోయింది.భూమి కేంద్ర భాగం 5 వేల కిలోమీటర్ల లోతులో ఉంటే, ఇప్పటి దాకా కేవలం 12 కిలోమీటర్ల దాకా మాత్రమే అన్వేషించగలిగారు.

అయితే, భూ ఉపరితలంతో పోల్చినప్పుడు, భూమి కోర్ నెమ్మదిగా, వ్యతిరేక దిశలో తిరుగుతోందని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ శాస్త్రవేత్తల బృందం కనుగొంది.

భూమి కోర్ భ్రమణ వేగం 2010 నుంచి మందగిస్తోందని శాస్త్రవేత్తల బృందం చెప్పింది. అయితే 5 వేల కిలోమీటర్ల లోతులోని కోర్ వరకు తవ్వకుండా శాస్త్రవేత్తలు ఈ నిర్ణయానికి ఎలా రాగలిగారు? భూమి కోర్ భాగం భూ ఉపరితలానికి వ్యతిరేక దిశలో తిరగడం వల్ల ఎటువంటి ప్రభావం పడుతుంది?


ఇప్పటిదాకా కోర్ గురించి అనేక ఊహాగానాలు వచ్చాయి. కోర్ గురించి అనేక కల్పిత గాథలు కూడా ప్రచారంలో ఉన్నాయి. 1964లో ‘జర్నీ టు ది సెంటర్ ఆఫ్ ది ఎర్త్’ నవల ప్రచురితమైంది. దీని ఆధారంగా తీసిన హాలివుడ్ సినిమాలు బాగా ప్రాచుర్యం పొందాయి.అయితే భూమి నిర్మాణాన్ని తేలికగా అర్థం చేసుకోవడానికి మనం దానిని ఓ గుడ్డుతో పోల్చుకుందాం. గుడ్డుపై ఉండే పెంకును భూమి ఉపరితలంగా, తెల్ల సొనను భూమి మాంటిల్ గానూ, పచ్చ సొనను కోర్‌గాను అనుకోవచ్చు.

భూమి అంతర్ కోర్ భాగం ఇనుము, నికెల్‌తో రూపొందిన గోళాకారంలో ఉంటుంది.

దాని వ్యాసార్థం 1,221 కిలోమీటర్లు. దాని ఉష్ణోగ్రత 5,400 డిగ్రీల సెల్సియస్. అంటే దాదాపు సూర్యుడి ఉష్ణోగ్రత (5,700 డిగ్రీలు)కు దగ్గరగా ఉంది.గతంలోని అధ్యయనాలు ఈ కోర్ భాగం భూమి నుంచి వేరుగా ఉండేదని, ఓ రకమైన లోహ ద్రవం వల్ల భూమి నుంచి విభజితమై స్వతంత్రంగా పనిచేస్తుందని సూచించాయి. అంటే ఇది ఇది భూమి లోపల స్వతంత్రంగా తిరుగుతుందని, మిగిలిన భూమితో దీనికి సంబంధం లేదని చెప్పేవారు.కానీ 40 ఏళ్ళలో తొలిసారిగా భూ ఉపరితలానికి కోర్ వ్యతిరేక దిశలో కదులుతోందని, భూమి మాంటెల్ కంటే కోర్ కాస్త నెమ్మదిగా కదులుతోందని తాజా అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయి.భూకంపం వచ్చినప్పుడు ఉత్పన్నమయ్యే భూకంప తరంగాల ద్వారా ఎలాంటి తవ్వకాలు జరపకుండానే భూమి కోర్ భాగం గురించి తెలుసుకోవచ్చు.

భూ ఉపరితలంపై భారీ భూకంపాలు సంభవించినప్పుడు, ఆ కంపన తరంగాల శక్తి భూమి కోర్ భాగానికి ప్రసారమై, తిరిగి ఉపరితలంపైకి ప్రవహిస్తుంది.

భూమి అంతర్భాగానికి చేరుకుని ఉపరితలానికి తిరిగి వచ్చే ఈ భూకంప తరంగాల శక్తి మార్గాలను శాస్త్రవేత్తల బృందం పరిశోధించింది.ఇందుకోసం వారు 1991 నుంచి 2023 మధ్య దక్షిణ శాండ్ విచ్ దీవులలో (అట్లాంటిక్ మహాసముద్రంలో జనావాసాలు లేని ద్వీపాలు) చుట్టూ నమోదైన 121 వరుస భూకంపాల నుంచి భూకంప సమాచారాన్ని క్రోడీకరించి విశ్లేషించారు.1971, 1974 మధ్య సోవియట్ అణు పరీక్షల డేటాను, అలాగే ఫ్రెంచ్, అమెరికన్ అణు పరీక్షల డేటాను కూడా విశ్లేషించారు.చందమామ మట్టిలో మొక్కలు పెంచిన శాస్త్రవేత్తలు.. జాబిల్లి మీద నివాసం దిశగా ముందడుగుదీనిపై ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ప్రొఫెసర్ టీవీ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ.. “భూమి కోర్ భాగం వ్యతిరేక దిశలో తిరుగుతోందని చెప్పడం నిజంగా సాధ్యం కాదు. అయితే దీనిని ఓ తేలికైన ఉదాహరణతో చెప్పొచ్చు.



మీరు ఓ కారులో గంటకు వంద కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నారు. మరో కారులో మీ మిత్రుడు కూడా 100 కిలోమీటర్ల వేగంతోనే ప్రయాణిస్తున్నారనుకుందాం. మీరిద్దరూ పక్కపక్కనే ప్రయాణిస్తున్నారు. హఠాత్తుగా మీ స్నేహితుడు తన కారు వేగాన్ని 80 కిలోమీటర్లకు తగ్గిస్తే, అతను మీ కంటే వెనుకకు వెళుతున్నట్టుగా కనిపిస్తారు. ఎందుకంటే మీరు వంద కిలోమీటర్ల వేగంతో ఉన్నారు కాబట్టి. అదేవిధంగా భూ కక్ష్య పరిభ్రమణ వేగంతో పోల్చినప్పుడు కోర్ వేగం తగ్గినట్టు అనిపిస్తుంది. అది వ్యతిరేక దిశలో ప్రయాణిస్తునట్టుగా అనిపిస్తుంది” అని డీవీ వెంకటేశ్వరన్ చెప్పారు.“మనం భూమి కోర్ భాగాన్ని ఇంకా పూర్తిగా అర్థం చేసుకోలేదు. పరిశోధనలు ఇంకా కొనసాగుతున్నాయి. కోర్ ఆకారం కూడా డేటా ఆధారంగా అంచనా వేసిందే. దీనికి కారణం మనం 5 వేల కిలోమీటర్ల లోతుకు చేరుకోకపోవడమే. భూకంప సమాచారం ఆధారంగా కోర్ భ్రమణ వేగం మందగించినట్టుగా శాస్త్రవేత్తలు నిర్ణయానికి వస్తున్నారు. బహుశా వారు భవిష్యత్తులో తమ నిర్ణయాన్ని మార్చుకుంటారేమో” అని ఆయన అన్నారు.ా కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రొఫెసర్ వెంకటేశ్వరన్ చెప్పారు.“కోర్ భాగం ఇనుము, నికెల్‌తో కూడి ఉంటుంది. దాని భ్రమణ వేగం తగ్గితే, అది భూ ఊపరితలంలో మార్పుకు కారణమవుతుంది” అని ఆయన తెలిపారు.“ఈ మార్పులలో అయస్కాంతావరణానిది కీలకాంశం. విశ్వంలో భూమి తన కక్ష్యలో తాను పరిభ్రమిస్తున్నప్పుడు, లోహాలతో తయారైన భూమి లోపలి కోర్ భాగం కూడా పరిభ్రమిస్తుంది. ఈ రెండు పరిభ్రమణల వల్ల, భూమి చుట్టూ అయస్కాంత శక్తి ఏర్పడుతుంది. అదే అయస్కాంతావరణం. ఈ అయస్కాంతావరణంలోని రేడియేషన్‌లు సూర్యుడి వేడి నుంచి భూమిని రక్షించే కవచంగా పనిచేస్తాయి. అలాగే భూకక్ష్యలోని కాలప్రమాణాలకు కూడా ఈ అయస్కాంతావరణం కారణమవుతుంది. అంటే మన రోజు ఎంతసేపు ఉండాలో నిర్ణయించేది ఈ అయస్కాంతావరణమేన్నమాట”.“మనకు అందుబాటులో ఉన్న సమాచారం మేరకు ఇది మరీ అంత పెద్ద ప్రభావం ఏమీ కాదు. ఓ రోజు కాలప్రమాణంలో మైక్రోసెకను తేడాకు అది కారణమవుతుంది. బహుశా కోర్ భ్రమణ వేగం ఇందుకు కారణమవుతోందేమో.. దీనిపై భవిష్యత్తులో మరింత పరిశోధన చేస్తేనే మనకు విషయం అర్థమవుతుంది” అని ప్రొఫెసర్ డీ.వీ. వెంకటేశ్వరన్ చెప్పారు.